ప్రజాశక్తి
శనివారం 18 నవంబర్ 2023 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

వారాల వడ్డీ...
విరుగుతోంది నడ్డి..

- సామాన్య,మధ్య తరగతి ప్రజలకు వడ్డీవ్యాపారుల గాలం
- పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెంలోని ఒక కాలనీకి శుక్రవారం ఉదయం 7 గంటల సమయంలో ఇద్దరు వ్యక్తులు బైకుపై వచ్చారు. నాలుగు పోర్షన్ల ఇంటి ముందు వాహనాన్ని నిలిపారు. ఓ వ్యక్తి లోపలి వెళ్లి ఓ పోర్షన్ తలుపు తట్టాడు. విషయం ఏంటని అడగా అప్పు తీసుకున్న డబ్బులు కోసం అని బదులిచ్చాడు. ఈ పోర్షన్ కాదు పక్క పోర్షన్ అని చెప్పినా అక్కడి నుంచి వెళ్లలేదు. ఆ పోర్షన్‌లో ఉంటున్న ఉద్యోగి ఆగ్రహం వ్యక్తం చేయడంతో పొరపాటు తెలుసుకొని పక్క పోర్షన్‌కు వెళ్లి ఇంటి పెద్దకు తెలియకుండా మహిళ నుంచి వారానికి సంబంధించిన వాయిదా మొత్తాన్ని తీసుకొని వెళ్లిపోయాడు.

ఆర్థిక అవసరాలే లక్ష్యంగా..

గతంలో జిల్లాలో కాల్‌మనీ వ్యవహారం కలకలం రేపిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం వారాల వడ్డీ పేరిట సామాన్య, మధ్య తరగతి ప్రజలను లక్ష్యంగా చేసుకొని కొందరు అప్పులిస్తున్నారు. యర్రగొండపాలెం పట్టణంతో పాటు పల్లెలకు కూడా తమ వ్యాపారాన్ని విస్తరించి ప్రజల ఆర్థిక అవసరాలను సొమ్ము చేసుకుంటున్నారు. పనుల్లేక సామాన్య, మధ్య తరగతి ప్రజలు ఆర్థికంగా చితికిపోతున్నారు. చెత్త, ఆస్తి పన్నులు, విద్యుత్, బస్సు ఛార్జీల పెంపు, తరచూ పెరుగుతున్న డీజిల్, పెట్రోల్ ధరల ప్రభావంతో నిత్యావసర సరకుల ధరలు చుక్కల టనంటుతున్నాయి. ఇంటిల్లిపాదీ రోజంతా కష్టపడినా పూట గడవడం కూడా కష్టంగా మారింది. కుటుంబ పోషణ, పిల్లల చదువులు, వైద్య ఖర్చులు, ఇతరత్రా అవసరాలకు చేతిలో చిల్లిగవ్వ లేక వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. పల్నాడు జిల్లా కారంపూడి, పిడుగురాళ్ల, గురజాల, తదితర ప్రాంతాలకు చెందిన వడ్డీ వ్యాపారులు యర్రగొండపాలెం కేంద్రంగా చేసుకుని యర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం మండల కేంద్రాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో వడ్డీ వ్యాపారాన్ని కోట్లలో నిర్వహిస్తున్నారు.

రూ. 5 వేలకు రూ. 2 వేలు వడ్డీ..

యర్రగొండపాలెం ప్రాంతంలో వారాల వడ్డీ వ్యాపారం జోరుగా సాగుతోంది. ఖాళీ ప్రాంసరీ నోటుపై రూ.20 వేలు ఇస్తున్నారు. అంతకంటే ఎక్కువ అయితే ఖాళీ ప్రాంసరీ నోట్ చెక్కు తీసుకుంటున్నారు. రూ.5 వేలకు రూ. 2 వేలు, రూ.10 వేలకు రూ.4 వేలు వడ్డీ చొప్పున అప్పులిస్తున్నారు. ఎంత మొత్తం తీసుకున్నా అసలు, వడ్డీ కలిపి భాగించగా వచ్చిన మొత్తాన్ని 28 వారాల్లో చెల్లించాలని షరతు విధిస్తున్నారు. ఉదాహరణకు ▶ 3లో

అందరిచూపు ఒంగోలు వైపే..

- పుట్టగొడుగుల్లా భూబాగోతాలు
- పార్టీ నేతల పాత్రపై మాజీ మంత్రి బాలినేని సీరియస్
- రాజకీయ దుమారం రేపిన మండువవారిపాలెం భూముల వ్యవహారం
- రియల్‌ఎస్టేట్ వ్యాపారంపై భూకుంభకోణాల ప్రభావం

ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

ఇపుడు రాష్ట్రంలో అందరి చూపూ ఒంగోలు వైపే ఉంది. ఎక్కడో ఉంటూ ఇక్కడ ప్లాటు కొనుక్కున్న వారంతా ఇపుడు తమ స్థలంఉందా? కబ్జాకు గురైందా?అనే కలవరంలో ఉన్నారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల్లోనూ ఇదే పరిస్థితి. విదేశాల్లో ఉన్నవారూ ఇపుడు ఆందోళన చెందుతున్నారు. రాజీవ్‌నగర్‌లో అమెరికాలో ఉన్నవారిప్లాట్లకే ఎసరు పెట్టిన సంగతి తెలిసిందే. దీంతో ఇతర ప్రాంతాల్లో ఉన్నవాళ్లంతా ఒంగోలులో ఏం జరుగుతోంది? ఈ నకిలీపత్రాల గొడవేంటి? అని చర్చించు కుంటున్నారు. నగరంలో నలుగురు నిలుచున్న చోట ఇదే విషయాన్ని చర్చించుకుంటున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారంపైనా ఈ ప్రభావం పడుతోంది. భూముల క్రయవిక్రయాలు ఆగాయి. నకిలీ కుంభకోణాలతో ముందు ఉన్న ప్లాట్లను ఎలా కాపాడు కోవాలిరా బాబూ అనే దిగాలులో మధ్య తరగతి వర్గాల వారు కొట్టుమిట్లాడుతున్నారు. కొత్తగా ప్లాట్లు కొనే పరిస్థితి కూడా లేదు. నగర శివార్లలో ఉన్న తమ ప్లాట్ల వద్దకు చాలా మంది వెళ్లి చూసుకుంటున్నారు. ఎవరైనా కబ్జా చేశారా? రికార్డులు తారుమారు చేశారా? అనే సందిగ్ధంలో ఉన్నారు. చాలామంది ఇదే పనిలో ఉన్నారు. తమకు కొనిపెట్టిన ఏజంట్లకూ ఫోన్లు చేసి తమ ప్లాటుకు ఇబ్బంది లేదు గదా?అని అడుగుతున్నారు. రోజురోజుకూ పుట్టగొడుగుల్లా వస్తోన్న కుంభకోణాల దెబ్బకు మధ్యతరగతి వర్గాల్లో మాత్రం కలవరంగానే ఉంది. ఒంగోలులో భూములకు భద్రత లేదనే నిర్ణయానికి వచ్చారు. ఒంగోలులో పెట్టుబడి పెట్టి ప్లాట్ల కొనడం, నిర్మించిన ఇళ్ల తీసుకోవడానికి భయపడుతున్నారు. రెండు నెలలుగా ఈ బాగోతాలు యథేశ్చగా సాగుతున్నాయి. ప్రారంభంలో అందరినీ లోపల వేయాలని మాజీమంత్రి బాలినేని గట్టిగానే హెచ్చరించారు. అందరూ వైసిపి నేతలే ఇందులో సూత్రదారులు కావడంతో ఆయన కొంత ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్కోవాల్సి వచ్చింది. సిఎం పేషీలో సమావేశం కూడా పెట్టారు. తర్వాత సిఎం జగన్‌తోనూ భేటీ అయ్యారు. మరోవైపు సిట్ అధికారులు అర్జీలు తీసుకుంటున్నారు. కేసులు నమోదు చేస్తున్నారు. అరెస్టులు జరుగుతున్నాయి. రోజురోజుకు ఈకేసులు పెరుగు తున్నాయి. తమ భూములకు నకిలీపత్రాలు పెట్టి రిజిస్ట్రేషన్ చేసకున్నారంటూ బాధితులు నిత్యం మీడియా వద్దకు బోరుమంటున్నారు. పోలీసు స్టేషన్లలోనూ పంచాయతీలు పెడుతున్నారని వెనుకాముందూ ఎవరూ లేని బాధితులు వాపోతున్నారు. నగరం చుట్టుపక్కల ఉన్న స్థలాల్లో ఎన్నిటికి ఫేక్ డ్యాక్యుమెంట్లు పెట్టారన్నదే ఆందోళనగా మారింది. నగరంలో బడాబాబుల భూములు, ప్లాట్లు, స్థలాలకు ఎసరుపెట్టారు. చాలా మంది పాలకపక్ష నేతలు కూడా బాధితులుగా ఉన్నారు. ఈ వ్యవహారంలో పాలకపక్ష నేతల తెరచాటు పాత్రే కీలకంగా మారింది. నేరస్తులు, బాధితులూ ఇద్దరిలోనూ అనేక మంది పాలకపక్షంలోనే ఉన్నారు. వీరంతా ఇపుడు గందరగోళంలో పడ్డారు. అన్నీ చివరికి మాజీ మంత్రి బాలినేని మెడకు చుట్టుకుంటున్నాయి. తాజాగా జిపిఎల వివాదం రాజకీయంగానూ దుమారం రేపుతోంది. మండువారిపాలెం భూముల వ్యవహారంలో నకిలీ జిపిఎ నాలుగు రోజులుగా కలకలం రేపింది. మేయర్‌భర్త పేరుతో 7 ఎకరాలకు జిపిఎ చేశారు. మరో వ్యక్తి పేరుతో మరో పాలకపక్ష నేత 7 ఎకరాలకు జిపిఎ పుట్టించారు. విచారణలో జిపిఎ చేసిన వ్యక్తికి ఆ భూములతో సంబంధం లేని తేలింది. ఈ వ్యవహారం అటు రాజకీయంగానూ దుమారం రేపగా ▶ 3లో

'అధికారం' అండతో..
గాడి తప్పుతోన్న 'పోలీస్'

- పోలీస్ స్టేషన్లలో పంచాయితీలు
- అధికారుల హెచ్చరికలు లెక్కచేయని వైనం

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

అధికార పార్టీ నేతల అండ ఉందిలే.. ఏమి చేసినా తమకేమి కాదలే అన్నట్లుగా కొందరు పోలీస్ అధికారుల తీరు ఉంది. దీంతో పోలీసు శాఖ ప్రతిష్ట మసకబారుతోంది. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించి కొందరు, అవినీతికి పాల్పడిన మరి కొందరు ఇటీవల సస్పెన్షన్‌కు గురయ్యారు.అయినప్పటికీ పోలీస్ అధికారులు, సిబ్బంది తీరులో ఏమాత్రం మార్పు కనిపించడం లేదు. గాడిలో పెట్టేవారు సైతం కనిపించడం లేదు.

వైసిపి ప్రభుత్వ హయాంలో రాజకీయ సిఫార్సులతో పోలీసు శాఖలో బదిలీలు జరుగుతున్నాయి. బాగా ఆదాయం వచ్చే పోలీస్ స్టేషన్లల్లో సిఐ, ఎస్ఐ పోస్టుల కోసం అధికారులు పోటీ పడుతున్నారు. ఆ స్టేషన్ల పరిధిలోని ఆదాయాలను లెక్కవేసుకుని అక్కడ పోస్టింగ్ కోసం లక్షలు ఇచ్చేందుకు కూడా వెనుకాడటం లేదు. తాము చేసిన ఖర్చు మూడు నుంచి ఆరు నెలల్లో వస్తుందనే భావనలో ఉన్నారు. గ్రానైట్ పరిశ్రమ క్వారీలు, ఇసుక, మట్టి అక్రమ రవాణా జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న పోలీస్‌స్టేషన్లకు మంచి ఆదాయ వనరులుగా మారాయి. దీంతో రాజకీయ సిపార్సులతో ఆయా స్టేషన్లలో పోస్టింగుల కోసం పోటీ పడుతున్నారు. అయితే పోలీస్ ఉన్నతాధికారుల సిఫార్సు ద్వారా వచ్చినా వారు అధికార పార్టీ నేతల కనుసన్నల్లోనే పనిచేయాల్సి వస్తుంది. తమ పరిధిలోని పోలీస్ అధికారుల నెల వారీ సంపాదన ఎంత అనే విషయం అధికార పార్టీ నేతలకు ముందుగానే తెలిసిపోతుంది. ఇందు కోసం ఆయా పోలీస్ స్టేషన్లలో తమకు నమ్మకస్తులైన పోలీసు సిబ్బదిని వేగుల్లా నియమించు కుంటున్నారు. అధికార పార్టీ నేతలు తమకు అండగా ఉంటారనుకుంటున్న పోలీస్ అధికారులు అడ్డగోలుగా వ్యవహరిస్తూ తమ ఉద్యోగాలకు ముప్పు తెచ్చు ▶ 3లో

కిటకిటలాడిన భైరవకోన

ప్రజాశక్తి-సిఎస్ పురం

కార్తీకమాసం ప్రారంభం కావడంతో ప్రముఖ పర్యాటక పుణ్యక్షేత్రమైన భైరవకోన భక్తులతో విరాజిల్లుతున్నది. ప్రతిరోజూ భక్తులు భైరవకోనను సందర్శించి కార్తీకదీపాలు వెలిగించి స్వామివార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం భైరవకోనలో జలపాతం, త్రిముఖ దుర్గా అమ్మవారు, కాలభైరవేశ్వరుడు, శివలింగాలు తదితర ప్రాంతాల్లో మహిళలు కార్తీక దీపాలు వెలిగించి తమ మొక్కుబడులను తీర్చుకున్నారు. ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ సిద్ధు రమణారెడ్డి, కార్యనిర్వహణాధికారి నారాయణరెడ్డిలు భైరవకోన క్షేత్రంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు.

భైరవకోనలో దీపాలు వెలిగించి పూజలు చేస్తున్న భక్తులు

21న టిడిపి సమావేశం

ప్రజాశక్తి-దర్శి

దర్శి నియోజకవర్గంలోని దర్శి, కురిచేడు, దొనకొండ, ముండ్లమూరు, తాళ్లూరు మండలాల్లో ఆయా మండల పార్టీ కార్యాలయాల్లో ఈ నెల 21వ తేదీన టీడీపీ మండల విస్తృత స్థాయి సమావేశాలు జరుగుతాయని దర్శి మండల పార్టీ అధ్యక్షులు చిట్టే వెంకటేశ్వర్లు, టౌన్ అధ్యక్షులు యాదగిరి వాసు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా దర్శి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, నియోజకవర్గ పరిశీలకులు నాదెండ్ల బ్రహ్మంచౌదరి హాజరవుతారని అన్నారు. కావున ఈ కార్యక్రమాలకు టీడీపీ మండలాల్లోని నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

సర్టిఫికెట్‌లు పోయినవి

జె పంగులూరు మండలం, నూజిల్లపల్లి గ్రామానికి చెందిన తాళ్ళూరి నరేంద్ర తండ్రి వెంకటరావు అను నాకు సంబందించిన పదో తరగతి, ఇంటర్ మార్క్స్ మెమో మరియు ఇంజనీరింగ్ ప్రొవిజినల్ సర్టిఫికెట్ లు పోయినవి. వారం రోజుల క్రితం మా ఊరు నుంచి పంగులూరు ద్విచక్ర వాహనం లో వెళ్తూ ఉండంగా సదరు సర్టిఫికెట్ లు ఉన్న కవర్ బ్యాగ్ పోయింది. కావున ఎవరికైనా సంబంధిత సర్టిఫికెట్లు దొరికితే దిగువ తెలిపిన చిరునామా కు తెలియ జేయగలరు.

తాళ్ళూరి నరేంద్ర,తండ్రి వెంకటరావు
హౌస్ నెం 1-10, నూజిల్లపల్లి గ్రామం,
పంగులూరు (మం), బాపట్ల జిల్లా,
సెల్ :7416025435

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 660/2021

పాలకొలను కొండారెడ్డి ..వాది

వర్సస్

బుక్కా రమేష్ ..ప్రతివాది

To,

ప్రతివాది చిరునామా

బుక్కా రమేష్ తండ్రి ఓబులేసు,
పామూరు పల్లె గ్రామము, కొమరోలు మండలము,
ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలోని వాది మీ నుండి దావా ప్రాంసరీ నోటు బాకీ రాగోరి దావా దాఖలు చేసినందున కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం సదరు దావాలో మీరు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు 21-11-2023 వ తేదీ వాయిదా వున్నది. మీరు వాయిదా రోజు ఉదయం గం. 10:30 ని.లకు పై కోర్టు నందు మీరు స్వయంగా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 17-11-2023 ఇట్లు

శ్రీ పి.యన్.శేషశయనా రెడ్డి.
శ్రీ యం.రంగారెడ్డి.
అడ్వకేట్స్, గిద్దలూరు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No :689/2022

దూదేకుల రహీంఖాన్ ..వాది

వర్సస్

దూదేకుల పెద్దరసూల్ ..ప్రతివాది

To,

ప్రతివాది చిరునామా

దూదేకుల పెద్ద రసూల్ తండ్రి పుల్లయ్య,
మెయిన్ రోడ్, గాజుల భాష ఇంటి దగ్గర,
బేస్తవారిపేట గ్రామం, బేస్తవారిపేట మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలోని వాది మీ నుండి దావా ప్రాంసరీ నోటు బాకీ రాగోరి దావా దాఖలు చేసినందున కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం సదరు దావాలో మీరు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు 21-11-2023 వ తేదీ వాయిదా వున్నది. మీరు వాయిదా రోజు ఉదయం గం. 10:30 ని.లకు పై కోర్టు నందు మీరు స్వయంగా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 17-11-2023 ఇట్లు

శ్రీ పి.యన్.శేషశయనా రెడ్డి.
శ్రీ యం.రంగారెడ్డి.
అడ్వకేట్స్, గిద్దలూరు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 609/2019

ఆరవీటి వెంకట శ్రీనివాసులు మరియొకరు ..వాది

వర్సస్

మోడంపూరి రంగరాజు మరియొకరు ..ప్రతివాదులు

To,

ప్రతివాదుల చిరునామా

D1) మోడంపూరి రంగరాజు
తండ్రి హనుమంతరాజు,
D2) మోడంపూరి హనుమంతరాజు
తండ్రి రంగరాజు
పై ఇద్దరి సాకెన్ డోర్ నెం : 3-14,
జయప్రకాష్ వీధి,
కంభం గ్రామము, కంభం మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాది మీ నుండి పరిహారం రాగోరి పై నెంబరు దావా దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ 21-11-2023న వాయిదా వుండినది. కావున మీరు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు మీరు స్వయంగా కానీ, లేదా మీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో మీ పరోక్షమందు సదరు దావాను విమర్శించి తీర్మానించబడును.

// పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ: 21-11-2023 ఇట్లు

శ్రీ పి.యన్.శేషశయనా రెడ్డి.
శ్రీ యం.రంగారెడ్డి.
అడ్వకేట్స్, గిద్దలూరు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 541/2021

రామిరెడ్డి సురేష్ రెడ్డి ..వాది

వర్సస్

కామిరెడ్డి ఆంజనేయరెడ్డి ..ప్రతివాది

To,

ప్రతివాది చిరునామా

కామిరెడ్డి ఆంజనేయరెడ్డి తండ్రి కాశిరెడ్డి,
వంగపాడు గ్రామం, బేస్తవారిపేట మండలము,
ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలోని వాది మీ నుండి దావా ప్రాంసరీ నోటు బాకీ రాగోరి దావా దాఖలు చేసినందున కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం సదరు దావాలో మీరు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు 21-11-2023 వ తేదీ వాయిదా వున్నది. మీరు వాయిదా రోజు ఉదయం గం. 10:30 ని.లకు పై కోర్టు నందు మీరు స్వయంగా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 21-11-2023 ఇట్లు

శ్రీ పి.యన్.శేషశయనా రెడ్డి.
శ్రీ యం.రంగారెడ్డి.
అడ్వకేట్స్, గిద్దలూరు.

మహారాజశ్రీ ఒంగోలు అడిషినల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ఒంగోలు

IA No : 508/2023

OS No : 150/2009

బిట్వీన్

పమిడి ఆదిలక్ష్మి మరియు ఇతరులు .....పిటీషనర్స్/ వాదులు

మరియు

పమిడి రమేష్ కుమార్ఏ రమేష్ మరియు ఇతరులు ..... రెస్పాండెంట్స్ /ప్రతివాదులు

To

R13) పమిడి ఇందిరమ్మ
భర్త లేట్ లక్ష్మీనారాయణ
వయసు 50 సం. హిందూ గృహిణి
R14) పమిడి శివకృష్ణ
తండ్రి లేటు లక్ష్మీనారాయణ వయస్సు 35 సం.
హిందూ సాఫ్ట్ వేర్ఇంజనీరు
R15) పమిడి రాము తండ్రి లేట్
లక్ష్మీనారాయణ వయస్సు 32 సం.హిందూ ఉద్యోగి
పై అందరి నివాసం కె.వి పాలెం గ్రామం చీమకుర్తి మండలం ప్రకాశం జిల్లా

పై నెంబర్ పిటిషన్ లో కోర్టు వారు మీకు నోటీసులు పంపగా మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు కావున కోర్టు వారు మీకు నోటిసు నిమిత్తం తేదీ 29-11-2023 కు వాయిదా వేసి ఉన్నారు. ఆ రోజు ఉదయం 10.30 గంటలకు పై తెలిపిన కోర్టులో మీరు స్వయంగా గాని లేదా మీ ఏజెంట్ ద్వారా గాని హాజరై సంజాయిషీ తెలుపు కొనవలెను లేనిచో కోర్టు వారు కేసును మీ పరోక్షమున తీర్మానించబడును

// కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //

ఇట్లు

మేకల రామమూర్తి
పెళ్లూరి రామకృష్ణ
అడ్వకేట్స్, ఒంగోలు

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No : 829/2021

IN

O.S.No : 541/2021

రామిరెడ్డి సురేష్‌రెడ్డి ..పిటిషనర్/వాది

వర్సస్

కామిరెడ్డి ఆంజనేయరెడ్డి .. రెస్పాండెంట్/ప్రతివాది

To,

రెస్పాండెంట్ / ప్రతివాది చిరునామా

కామిరెడ్డి ఆంజనేయరెడ్డి తండ్రి కాశిరెడ్డి,
వంగపాడు గ్రామం, బేస్తవారిపేట మండలము,
ప్రకాశం జిల్లా.

పై నెంబర్ పిటిషన్‌లో పిటిషనర్/వాది మీ నుండి దావా ప్రాంసరీ నోటు తాలూకు బాకీ రాగోరి దావా దాఖలు చేసి అందులో I.A.NO 829/2021 లో నీకు చెందినటువంటి దావా షెడ్యూల్ ఆస్థిని జడ్జిమెంట్ కంటే ముందే అటాచ్‌మెంట్ (Attachment before Judgement) కోరుతూ పిటిషన్ దాఖలు చేసినందున కోర్టు వారి ఉత్తర్వు ప్రకారం సదరు I.A.NO 829/2021 పిటిషన్ లో మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు 21-11-2023 వ తేదీ వాయిదా వున్నది. మీరు వాయిదా రోజు ఉదయం గం. 10:30 ని.లకు పై కోర్టు నందు మీరు స్వయంగా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణ లుంటే తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షమందు పిటిషన్‌ను విమర్శించి తీర్మానించబడును.

// పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 17-11-2023 ఇట్లు

శ్రీ పి.యన్.శేషశయనా రెడ్డి.
శ్రీ యం.రంగారెడ్డి.
పిటిషనర్ / వాది పరం అడ్వకేట్స్,
గిద్దలూరు.

మహారాజశ్రీ ఒంగోలు అడిషినల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ఒంగోలు

IA No : 509/2023

OS No : 150/2009

బిట్వీన్

పమిడి ఆదిలక్ష్మి మరియు ఇతరులు ..పిటీషనర్స్/వాదులు

మరియు

పమిడి రమేష్ కుమార్ @ రమేష్ మరియు ఇతరులు ..... రెస్పాండెంట్స్ /ప్రతివాదులు

To

R13)పమిడి ఇందిరమ్మ, భర్త లేట్ లక్ష్మీనారాయణ
వయసు 50 సం. హిందూ గృహిణి
R14) పమిడి శివకృష్ణ, తండ్రి లేటు లక్ష్మీనారాయణ
వయస్సు 35 సం. హిందూ సాఫ్ట్ వేర్ఇంజనీరు
R15) పమిడి రాము తండ్రి లేట్ లక్ష్మీనారాయణ
వయస్సు 32 సం.హిందూ ఉద్యోగి
పై అందరి నివాసం కె.వి పాలెం గ్రామం చీమకుర్తి
మండలం ప్రకాశం జిల్లా

పై నెంబర్ పిటిషన్‌లో కోర్టు వారు మీకు నోటీసులు పంపగా మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు కావున కోర్టు వారు మీకు నోటిసు నిమిత్తం తేదీ 29-11-2023 కు వాయిదా వేసి ఉన్నారు. ఆ రోజు ఉదయం 10.30 గంటలకు పై తెలిపిన కోర్టులో మీరు స్వయంగా గాని లేదా మీ ఏజెంట్ ద్వారా గాని హాజరై సంజాయిషీ తెలుపు కొనవలెను లేనిచో కోర్టు వారు కేసును మీ పరోక్షమున తీర్మానించబడును

// కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //

ఇట్లు

మేకల రామమూర్తి
పెళ్లూరి రామకృష్ణ
అడ్వకేట్స్, ఒంగోలు

మహారాజు శ్రీ బాపట్ల ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో.

I.A No : 820/2016

in .

I.A. No : 1876/2015.

in.

O.S No : 6/2011

Between:

ఇనగంటి హైమవతి, వగైరాలు ....పిటీషనర్స్

Vs

గమిని వెంకట సుబ్బారావు (died) వగైరాలు ....రెస్పాండెంట్స్

To

R4). గోగినేని వీనస్ W/o: కిషోర్, అప్పికట్ల,
బాపట్ల మండలం.
R5).వేజెండ్లసంధ్యారాణి,W/o సుధాకర్, అప్పికట్ల,
బాపట్ల మండలం.
R6). గమిని శ్రీధర్ S/o: లేటు వెంకటసుబ్బారావు,
అప్పికట్ల, బాపట్ల మండలం.

ఈ నెంబరు దావాలోని I.A.1876/2015 ఫైనల్ డిక్రీ లో 1వ రెస్పాండెంటు అయిన గమిని వెంకట సుబ్బారావు మరణించిన కారణం చేత వారసు లైన తమకు కోర్టు ద్వారా అనేక పర్యాయములు I.A.NO: 820/2016లో నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్న కారణం చేత శ్రీకోర్టువారి – ఉత్తర్వుల ప్రకారం ఈ పేపరు ప్రకటన ద్వారా రెస్పాండెంట్స్ 4 to 6 కు తెలియపరచునది ఏమనగా ది 22-11-2023 తేదీన ఉదయం 10-30 గంటలకు పై తెల్పిన కోర్టులో మీరు స్వయంగా గానీ, అడ్వకేటు ద్వారా గానీ హజరై I.A. NO:820/2016 పిటీషన్ లో మీ ఆంక్షలు, ఆక్షేపణలు తెలియపరుచుకొన వలెను. లేనిచో, శ్రీ కోర్టువారు తమ పరోక్షమున I.A. 820/2016 తీర్మానం చేయు దురని తెలియపరచటమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం //

వాయిదా తేది : 22-11-2023

శ్రీ కోటంరాజు శేషచంద్రమౌళీశ్వరరావు,
C.V. ప్రవీణ్ కుమార్.
పీటీషనర్స్ తరుపు అడ్వకేట్స్,బాపట్ల.
Cell : 93984 70685

ఒంగోలు ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS No : 440/2021

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శ్రీ బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ బ్రాంచ్ ఒంగోలు ....వాది

వర్సెస్

ఓం సాయిరాం జువెలరీ వర్క్స్ వగైరా ..ప్రతివాదులు

To

D1)ఓం సాయిరాం జ్యువెలరీ వర్క్స్ పద్రంకి
గిరిబాబు తండ్రి గరికినాయుడు
D2) పద్రంకి గిరిబాబు తండ్రి గరికినాయుడు
D1,D2, ల నివాసం **D. No: 20-1-123,**
గంటా పాలెం వినాయకుని గుడి వెనక,
ఒంగోలు అని వారికి

వాది పై నెంబరు న దావా పరిహారములు రాబట్టుకోను నిమిత్తం మీపై దావా చేయగా మీకు నోటిసు నిమిత్తం తేది 22-11-2023 న ఉదయం 10:30 కి వాయిదా ఉన్నందున మీరు స్వయంగా గాని లేక వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకొనని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించ బడును

// కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //

ఒంగోలు
తేది : 16-11-2023 ఇట్లు

ముదివర్తి రాఘవరావు
పెళ్లూరి వసుంధర
అడ్వకేట్స్, సీతారాంపురం
ఒంగోలు

మహారాజశ్రీ ఒంగోలు అడిషినల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ఒంగోలు

IA No : 507/2023

OS No: 150/2009

బిట్వీన్

పమిడి ఆదిలక్ష్మి మరియు ఇతరులు ...పిటీషనర్స్/ వాదులు

మరియు

పమిడి రమేష్ కుమార్ @ రమేష్ మరియు ఇతరులు ..... రెస్పాండెంట్స్ /ప్రతివాదులు

To

R13) పమిడి ఇందిరమ్మ
భర్త లేట్ లక్ష్మీనారాయణ
వయసు 50 సం. హిందూ గృహిణి
R14) పమిడి శివకృష్ణ
తండ్రి లేటు లక్ష్మీనారాయణ వయస్సు 35 సం.
హిందూ సాఫ్ట్ వేర్ఇంజనీరు
R15) పమిడి రాము తండ్రి
లేట్ లక్ష్మీనారాయణ వయస్సు 32 సం.
హిందూ ఉద్యోగి
పై అందరి నివాసం కె.వి పాలెం గ్రామం
చీమకుర్తి మండలం, ప్రకాశం జిల్లా

పై నెంబర్ పిటిషన్ లో కోర్టు వారు మీకు నోటీసులు పంపగా మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు కావున కోర్టు వారు మీకు నోటిసు నిమిత్తం తేదీ 29-11-2023 కు వాయిదా వేసి ఉన్నారు. ఆ రోజు ఉదయం 10.30 గంటలకు పై తెలిపిన కోర్టులో మీరు స్వయంగా గాని లేదా మీ ఏజెంట్ ద్వారా గాని హాజరై సంజాయిషీ తెలుపు కొనవలెను లేనిచో కోర్టు వారు కేసును మీ పరోక్షమున తీర్మానించబడును

// కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //

ఇట్లు

మేకల రామమూర్తి
పెళ్లూరి రామకృష్ణ
అడ్వకేట్స్, ఒంగోలు

ప్రజాశక్తి 3
శనివారం 18 నవంబర్ 2023

కార్యక్రమంలో మాట్లాడుతున్న రవీంద్రారెడ్డి

జన్ జాతీయ గౌరవ దీవాస్ వేడుకలు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాలలోని శివ సదన్‌లో జన్ జాతీయ గౌరవ దీవాస్ ట్రైబల్ ఫ్రైడే ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఐటిడిఏ పీవో డాక్టర్ బి రవీంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెంచుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర పథకం చేపడుతున్న వివధ పథకాల గురించి అవగాహన కల్పించారు. రెండు రోజుల శిక్షణా కార్యక్రమంలో సిఎంవిడివికె లబ్ధిదారులకు అటవీ ఫల సాయ సేకరణలో మెలుకువలు, ప్యాకింగ్, మార్కెటింగ్, మెలుకువలను వివరించారు. షరబత్ తయారీ, ఉసిరి క్యాండిల్ తయారీ, బ్రిండింగ్‌పై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ కేజీ నాయక్, జీసీసీ ఇంచార్జి డిఎం తిరుపతి, వైకెపి ఏపిఎంలు సత్యనారాయణ, జవహర్‌బాషా, ట్రైనర్లు, సాంకేతిక సమాయకులు లాల అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ప్రసారం నిలిపివేత

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం 132 కేవీ సబ్ స్టేషన్ పరిధిలో గల యర్రగొండపాలెం, బోయలపల్లి, మిల్లంపల్లి, వీరభద్రాపురం, కొలుకుల, అయ్యంబొట్లపల్లి, పరిధిలో గల సబ్ స్టేషన్‌లలో మరమ్మతులు చేస్తున్న కారణంగా శనివారం ఉదయం 9 గంటలు నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ ప్రసారం నిలిపివేయబడుతుందని విద్యుత్ ఏఈ తలపాటి అల్లూరయ్య శుక్రవారం తెలిపారు. అలాగే త్రిపురాంతకం, పుల్లలచెరువు మండలాల్లో కూడా సబ్ స్టేషన్‌లలో విద్యుత్ మరమ్మతులు చేస్తున్న కారణంగా విద్యుత్ ప్రసారం నిలిపివేయబడుతుందన్నారు. ప్రజలు ఈ అసౌకర్యాన్ని గమనించి విద్యుత్ శాఖ వారితో సహకరించాలని కోరారు.

అల్లూరయ్య, ఏఈ

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE, KAVALI
HMOP NO.24/2023

BETWEEN:
DAVULURI MALAKONDAIAH, - PETITIONER
VS
DAVULURI SWAPNA @ MANDA SWAPNA - RESPONDENT

To,
DAVULURI SWAPNA
@ MANDA SWAPNA,
W/o **MALAKONDAIAH,**
D/o LATE VENKATASUBBAIAH.
C/O CHOPPARA ESWARAMMA :
KOTAIAH NAGAR COLONY,
BADDIPUDI (VILLAGE & POST),
ULAVAPADU MANDAL, PRAKASAM DISTRICT, CELL :8143947158. అనువారికి,

ఈ నంబరున పిటిషనరు U/sec13-1(ib) హిందూ మ్యారేజ్ యాక్ట్ ప్రకారం పిటిషన్ దాఖలు చేసి యున్నందుకు నీకు నోటీసు నిమిత్తం **తే.11-12-2023ది.** కి వాయిదా వేయబడి యున్నది. ఆ దినము పగలు **10.30 గంటలకు** పై కోర్టు వారి ఎదుట నీవు హాజరై, ఆక్షేపణలు తెలుపు కొనవలయును. లేని యెడల నీ పరోక్షమందు యక్సు పార్టీగా తీర్మానించబడును.

ఇట్లు,
శ్రీ ఆర్.పి.ప్రసన్న కుమార్,
పిటిషనరు తరుపు న్యాయవాది, కావలి.

రాష్ట్రంలో, దేశంలో అసమర్థ పాలన సాగుతోంది

కాంగ్రెస్ కమిటీ జాతీయ కార్యదర్శి ప్రసాద్

ప్రజాశక్తి - మార్కాపురం రూరల్

రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, కేంద్రంలో ప్రధాని మోడీ అనుసరిస్తున్న అస్తవ్యస్త విధానాల ఫలితంగా ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దిగజారిపోయిందని దీంతో అన్ని వర్గాల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అఖిలభారత కాంగ్రెస్ కమిటీ జాతీయ కార్యదర్శి డాక్టర్ సిరివెళ్ళ ప్రసాద్ ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం సాయంత్రం స్థానిక ప్రెస్ క్లబ్‌లో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త న్యాయవాది సయ్యద్ జావిద్ అన్వర్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశం యావత్తు నేడు కాంగ్రెస్ పార్టీ యువ నేత రాహుల్ వైపు చూస్తుందని అన్నారు. ఈ నెలలో జరగబోవు ఛత్తీస్గడ్, మధ్యప్రదేశ్, తెలంగాణ, రాజస్థాన్ తదితర రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించబోతుందన్నారు. ఏపిలో బిజెపి అంటే బాబు, జగన్, పవన్ కళ్యాణ్‌లాగా మారిపోయిందని ఎద్దేవ చేశారు. తాము అధికారంలోకి వస్తే సంవత్సరంలోపు వెలిగొండను పూర్తి చేస్తామని చెప్పిన జగన్ అధికారంలోకి వచ్చి ఐదు సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ పూర్తి చేయకపోవడం ఈ ప్రాంత ప్రజలను మోసం చేయడమేనని విమర్శించారు. మరోవైపు ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్వం త్యాగం చేసిన ముంపు గ్రామాల బాధితులకు నేటికీ ఆర్ ఆర్ ప్యాకేజీ ఇవ్వకపోవడం వారిని మోసం చేయడమేనని అన్నారు.ఇప్పటికైనా ముంపు గ్రామాల బాధితులకు నష్టపరిహారం చెల్లించి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదా సుధాకర్ రెడ్డి, జిల్లా జిల్లా కాంగ్రెస్ పార్టీ కిసాన్ నాయకులు గాలి వెంకట్రామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పి. కొండారెడ్డి, పార్టీ నాయకులు సుబ్బారెడ్డి ,మల్లికార్జునరావు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

అందరిచూపు ఒంగోలు వైపే..

(మొదటిపేజీ తరువాయి)

మాజీ మంత్రి బాలినేని, మాజీ ఎమ్మెల్యే దామచర్ల మధ్య మాటల యుద్ధం నడిచింది. రెండు మూడు రోజులు వారిద్దరూ ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకున్నారు. ఈ భూముల వ్యవహారంలో పాలకపక్ష నేతలు చేసిన తప్పిదాలకు బాలినేని ఇరుకున పడ్డారు. మేయర్‌పై సీరియస్‌గా ఉన్నారు. గట్టిగా వార్నింగ్ ఇవ్వడంతో ఆమె తన భర్తపేరుతో తీసుకున్న జిపిఎను రద్దుచేసుకున్నట్లు ప్రకటించారు. ప్రభుదాస్ అనే వ్యక్తి పేరుతో మరో 7ఎకరాలకు జిపిఎ ఉంది. దాని వ్యవహారం ఏమిటనే విషయం తేలాల్సి ఉంది. మండువారిపాలెం భూముల విషయంలో పార్టీ నేతల పాత్రపై మాజీ మంత్రి బాలినేని తీవ్ర ఆగ్రహంగానే ఉన్నారు. నేనున్నంతకాలం భూ వివాదాలకు తావివ్వబోనంటూ హైదరాబాదు నుంచి రాగానే ప్రకటించారు. ఆయన వార్నింగుతోనే మేయర్ భర్త జిపిఎ రద్దయింది. దీంతో బాలినేని ఈ వ్యవహారానికి కొంత చికిత్స చేసినట్లయింది. నగరం చుట్టూ ఇలాంటి భాగోతాలే కనిపిస్తున్నాయి. రిజిస్ట్రేషన్ కార్యాలయమే కీలకంగా ఈ అక్రమాలకు ఆజ్యం పోసింది. ముందు విచారణ ఇక్కడ నుంచే ప్రారంభించాలి. ఇక్కడ జరిగిన తప్పిదాలపై సీరియస్‌గా చర్యలు తీసుకుంటే తప్ప వీటికి అడ్డుకట్టపడేలా కనిపించడం లేదు. ఇపుడు ఒంగోలులో భూమి అంటేనే అమ్మో అనే పరిస్థితికి తెచ్చారు. ఇదొక కలంకంగా మారింది. దీని నుంచి బయటపడాలంటే రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడ గట్టిగా దృష్టిసారించాలి. సిట్ కూడా ఒత్తిళ్లకు తలొగ్గకుండా చర్యలు తీసుకోవాలి. ఎవరైనా వీటిపై మాట్లాడినా, విమర్శలు చేసినా ఇతర విషయాలు చెప్పినా వారిని నోటీసులు ఇస్తున్నారు. ఆ విషయాలను పరిశీలించి దర్యాప్తునకు ఉపయోగించుకోవాలనే ఆలోచన చేయాలి. ఆ దిశగా సిట్ దర్యాప్తు వేగవంతం కావాలి.

వారాల వడ్డీ.. విరుగుతోంది నడ్డి..

(మొదటిపేజీ తరువాయి)

రూ.5 వేలు తీసుకుంటే వడ్డీ రూ.2 వేలు కలిపి మొత్తం రూ.7 వేలను వారానికి రూ. 250 చొప్పున 28 వారాల పాటు వాయిదా పద్ధతిలో చెల్లించాలి. ఒక వేళ మధ్యలో కొన్ని వారాలు చెల్లించకపోతే అదనంగా వడ్డీ చెల్లించాల్సి ఉంటుంది. సామాన్యుల నడ్డి విరుస్తున్న ఈ వ్యాపారం బాహాటంగా సాగుతున్నా అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. బాధితులు ఎవరైనా తమకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని చెబుతున్నారు.

కుటుంబ కలహాలకు ఆజ్యం..

వారాల వడ్డీ వ్యాపారులు కుటుంబాల్లో కలహాలకు ఆజ్యం పోస్తున్నారు. కొందరు వ్యాపారులు ఇంటి పెద్దకు తెలియకుండా మహిళలకు రుణాలు ఇస్తున్నారు. వారు ప్రతి వారం వాయిదా మొత్తాన్ని చాటు మాటుగా చెల్లించాల్సి వస్తోంది. ఇంట్లో తెలియగానే భార్యాభర్తల మధ్య గొడవలు చోటు చేసుకుంటున్నాయి. వాయిదా చెల్లించాల్సిన సమయం వస్తుందంటే మహిళలు భయంగా కాలం వెళ్లదీస్తున్నారు. సకాలంలో చెల్లించకపోతే ఇంటికి వచ్చి ఎక్కడ గొడవ చేస్తారోనని ఆందోళన చెందుతున్నారు. చేతిలో డబ్బు లేకపోతే చేబదులు తీసుకుని కడుతున్నారు. గతంలో కాల్‌మనీ వ్యవహారంలో చిక్కుకొని కొందరు ఆత్మహత్యలకు పాల్పడిన ఘటనలూ ఉన్నాయి. అలాంటివి చోటుచేసుకోక ముందే యంత్రాంగం మేల్కొని వారాల వడ్డీ వ్యవహారానికి అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉంది.

పేదల నడ్డి విరుస్తున్న వడ్డీ వ్యాపారులు

పల్నాడు జిల్లా నుంచి వడ్డీ వ్యాపారులు యర్రగొండపాలెం ప్రాంతానికి వచ్చి పేదలను బుట్టలో వేసుకుంటున్నారు. అధి వడ్డీలకు డబ్బులిస్తున్నారు. సకాలంలో కట్టకపోతే ఇంటి ముందు గొడవలు చేస్తున్నారు. గత్యంతరం లేక పేదలు వారాల వడ్డీ వైపు మొగ్గు చూపుతున్నారు.

గర్నెపూడి సీమోను, యర్రగొండపాలెం .

'అధికారం' అండతో.. గాడితప్పుతోన్న 'పోలీస్'

(మొదటిపేజీ తరువాయి)

కుంటున్నారు. ఎస్‌పి వకుల్ జిందాల్ నెలవారీగా నిర్వహిస్తున్న నేర సమీక్షా సమావేశాల్లో పోలీస్ అధికారులను తరచుగా హెచ్చరిస్తున్నారు. మూడు రోజుల క్రితం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఓ సిఐని పోలీస్ అధికారిగా నువ్వు అనర్హుడు అని, ఇంటికి వెళ్లిపో అంటూ బయటకు పంపారు. చుండూరు పోలీస్‌స్టేషన్‌లో రూ.45 వేల లంచం తీసు కుంటుండగా ఎస్ఐ, ఇద్దరు పోలీసులను ఎసిబి అధికారులు పట్టుకున్నారు. లంచం తీసుకున్న ఎస్ఐ, ఇద్దరు కానిస్టేబుళ్లు సస్పెన్షన్‌కు గురయ్యారు. ఈ విషయంపై పోలీస్ శాఖ నిర్వహించిన అంతర్గత విచారణలో అక్కడి సిఐ పాత్రపై కూడా ఆరోపణలు వచ్చాయి. ఆ సిఐకి స్థానిక అధికార పార్టీ నేతతో బంధుత్వం ఉంది. దీంతో ఆయన్ని కాపాడే ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. కొల్లూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో సామాజిక మాధ్యమాల్లో టిడిపి, వైసిపి వర్గాల మధ్య వాట్సాప్ మేసేజ్‌ల విషయంలో వివాదం చోటు చేసుకుంది. అయితే ఎస్ఐ తనను పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి వేధింపులకు గురిచేశారంటూ వికలాంగుడు కిరణ్ కుమార్ ఆత్మహత్యకు యత్నించాడు. తండ్రి ఆచూకీ కోసం కిరణ్‌కుమార్‌ను పోలీస్‌స్టేషన్‌లో వేధింపులకు గురి చేసి కొట్టినట్లు ఆరోపణలు వచ్చాయి. పర్చూరు నియోజకవర్గంలో ఫారం 7 దరఖాస్తుల సమాచారాన్ని పోలీస్ అధికారులు తీసుకొని ఓట్ల తొలగింపు కోసం బిఎల్‌ఒలపై ఒత్తితెచ్చినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ ఘటనలో మార్టూరు సిఐ టి ఫిరోజ్, పర్చూరు ఎస్ఐ ప్రసాద్, మార్టూరు ఎస్ఐ కమలాకర్, గతంలో యద్దనపూడి ఎస్ఐగా పనిచేసి విఆర్‌లో ఉన్న కె.అనూక్ సస్పెన్షన్‌కు గురయ్యారు. 9 మంది మహిళా పోలీసులు షోకాజ్ నోటీసులు అందుకున్నారు. గతంలో అద్దంకి సిఐగా పనిచేసిన రోశయ్య ప్రైవేట్ వ్యవహారాల్లో జోక్యం చేసుకుని ఆడియో టేపుల వివాదంలో చిక్కి విఆర్‌కు వెళ్లారు. బాపట్ల చుండూరుపల్లిలో దళితరైతులపై దాడి ఘటనలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎస్ఐ వెంకటప్రసాద్ సస్పెన్షన్‌కు గురయ్యారు. అదేవిధంగా పలు పోలీస్‌స్టేషన్లలో గంజాయి విక్రయాలు, ప్రైవేట్ పంచాయితీలు, భూములకు సంబంధించిన వివాదాల్లో పోలీసులు పంచాయతీలు నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.అధికార పార్టీ నేతల మెప్పుకొసమే కొంతమంది పోలీసు అధికారులు ఇలా చేసి తమ ఉద్యోగాలకు ముప్పు తెచ్చుకుంటున్నట్లుగా చర్చ నడుస్తోంది.

ప్రమాదంలో నుజ్జు నుజ్జయిన కారు

కారును ఢీ కొన్న లారీ

ప్రజాశక్తి-అద్దంకి

ఒక్కసారిగా రాంగ్ రూట్లో లారీ ఎదురుగా రావడంతో లారీ కారును ఢీకొన్న ఘటన శుక్రవారం పట్టణ సమీపంలోని మధుర నగర్ వద్ద చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. పట్టణానికి చెందిన మధు అనే వ్యక్తి వ్యక్తిగత పనులు ముగించుకొని ఒంగోలు నుంచి అద్దంకి వస్తున్న సమయంలో రాంగ్ రూట్‌లో ఎదురుగా ఒక్కసారిగా లారీ రావడంతో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదంలో కారు నుజ్జునుజ్జయింది. ట్రాఫిక్ కొద్దిసేపు అంతరాయం కలగడంతో పోలీసులు కారును ప్రోక్లైన్ సహాయంతో పక్కకు తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి-రేపల్లె

రేపల్లె పట్టణ పోలీస్ స్టేషన్ పరిధి జగనన్న కాలనీలో తలపాల సురేష్ (21) అనే వ్యక్తి పద్మ పూజిత ఫైనాన్స్ వాళ్ల ఒత్తిడి వల్ల రాత్రి 8 గంటల సమయంలో ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్సై హరిబాబు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పద్మ పూజిత ఫైనాన్స్ దగ్గర బండి తీసుకుని మూడు నెలల నుండి కిస్తీ కట్టకపోవడంతో ఫైనాన్సర్లు డబ్బులు కట్టండి లేకపోతే బండి తిరిగి ఇవ్వండి అని ఒత్తిడి చేయడంతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడని తెలిపారు. భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై హరిబాబు తెలిపారు.

తలపాల సురేష్

ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-పంగులూరు

ఎదురు ఎదురుగా వస్తున్న రెండు మోటర్ సైకిళ్ల ఢీకొన్న ప్రమాదంలో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం సాయంత్రం పంగులూరు సమీపంలో జరిగింది. వివరాల్లోకెళ్తే... మండలంలోని చందలూరు గ్రామానికి చెందిన బి.చంద్రగిరి, ఆయన పెదనాన్న ఆనందయ్యలు మోటార్ సైకిల్ పై పొగనారు మూట వేసుకొని పంగులూరు వైపు నుంచి చందలూరు వెళుతున్నారు. ఈ క్రమంలో మలుపు తిరిగే ప్రదేశంలోకి వెళ్ళగానే, ఎదురుగా వస్తున్న మోటార్ సైకిలిస్టు చంద్రగిరి నడుపుతున్న మోటార్ సైకిల్‌ను ఢీ కొట్టి వెళ్ళిపోయాడు. దీంతో చంద్రగిరి నడుపుతున్న మోటార్ సైకిల్ పడిపోయింది. ఈ ప్రమాదంలో క్షతగాత్రుడికి తలకు, కాళ్ళకు, చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. కొరిసపాడు 108 వాహనంలో చంద్రగిరిని తీసుకొని అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు.

చెట్టును ఢీ కొన్న కారు.. ముగ్గురికి స్వల్ప గాయాలు

కొండపి : కారు చెట్టును ఢీ కొట్టిన ఘటన మండలంలోని ముప్పవరం మలుపు వద్ద చోట్టు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చినవెంకన్నపాలెం గ్రామానికి చెందిన వారు కొండపి పనులు నిమిత్తం కారులో వెళ్లి తిరిగి స్వగ్రామం వచ్చే క్రమంలో ముప్పవరం దాటిని తరువాత ఉన్న మలుపు వద్ద కారు అదుపు తప్పి పక్కనే ఉన్న చెట్టును బలంగా డీ కొట్టింది. దానితో కారు ముందు ప్రక్క నుజ్జు నుజ్జు అయింది. ప్రమాదంలో ఇద్దరు యువకులకు చిన్నపాటి గాయాలు ఒకరికి తలకు గాయాలు అయ్యాయి. వెంటనే ఘటన స్థలానికి కొండపి ఎస్ఐ నాగరాజు చేరుకున్నారు. వారిని కొండపి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి ప్రథమ చికిత్స చేయడం జరిగింది.

ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ సూచనలిస్తున్న ట్రైనీ డిఎస్‌పి దివ్యశ్రీ

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి - చీరాల

ట్రాఫిక్ నిబంధనలను పాటించకుండా ఇస్తా రీతిగా వ్యవహరిస్తే ఆటో డ్రైవర్లపై కఠిన చర్యలు తప్పవని ట్రైనీ డిఎస్పి దివ్యశ్రీ హెచ్చరించారు. పట్టణంలోని ఆటో డ్రైవర్లతో నూతన ట్రాఫిక్ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన ఎన్ గోపి శుక్రవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. ట్రాఫిక్ నియంత్రణకు ఆటో డ్రైవర్లు సహకరించాలని అన్నారు. ప్రయాణికులను సురక్షితంగా గమ్య స్థానాలకు చేర్చాలన్నారు. ఆటో డ్రైవర్ వివరాలను ఆటోలో డిస్‌ప్లే చేయాలని సూచించారు. పట్టణంలో వాహన రద్దీ అధికంగా ఉంటుందని అన్నారు. కావున ఆటోలు ఎక్కడపడితే అక్కడ నిలపవద్దని చెప్పారు. ట్రాఫిక్ జాగ్రతలు పాటించాలని అన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ సల్మాన్ రాజు, సిబ్బంది పాల్గన్నారు.

ఇన్‌ఛార్జి ఎంపిడిఒ బాధ్యతలు తీసుకున్న కె నేతాజి

ఇన్‌ఛార్జీ ఎంపిడిఒగా నేతాజీ

ప్రజాశక్తి - వేటపాలెం

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమాన్ని నూరుశాతం అమలు జరిగే విధంగా కృషి చేస్తానని ఎంపీడీఒ కె నేతాజీ అన్నారు. ఇన్చార్జి ఎంపీడీఒగా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. రెగ్యులర్ ఎంపీడీఒ రూతమ్మ సెలవు పెట్టడంతో జెడ్‌పి సీఈఒ జాలిరెడ్డి ఆదేశాల మేరకు చార్జి తీసుకున్నట్లు తెలిపారు. మండలంలో ఎలాంటి సమస్యలున్న సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలు తనతో నేరుగా మాట్లాడొచ్చని అన్నారు. ఈనెల 27నుండి ప్రారంభం కానున్న కుల గణన కార్యక్రమానికి ముందస్తుగా సచివాలయ సిబ్బంది, వాలంటీర్లకు సూచనలు, అవగాహన కల్పిస్తామని అన్నారు. తొలుత నేతాజీకి మండల పరిషత్ సిబ్బంది మర్యాదపూర్వకంగా పుష్ప గుచ్చాన్ని అందించారు. కార్యక్రమంలో యుడిసి జయరాజ్, జూనియర్ అసిస్టెంట్ నాన్సీ సౌజన్య, టైపిస్టు లీలకుమారి, కంప్యూటర్ అనిల్ కుమార్ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న సిపిఐ జిల్లా కార్యదర్శి టి శింగరకొండ

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - సంతమాగులూరు

జిల్లాలో కరువు నివారణ చర్యలు వెంటనే చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ డిమాండ్ చేశారు. ఏల్చూరులోని బస్టాండ్ సెంటర్‌లో ఈనెల 20, 21తేదీలలో విజయవాడలో జరిగే 30 గంటల నిరసన దీక్షకు సంబంధించిన గోడ పత్రిక శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సింగరకొండ మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపుగా 440 మండలాల్లో కరువు తాండవిస్తుందని అన్నారు. ఆయా మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాల్సి ఉండగా కేవలం 101 మండలాలు మాత్రమే ప్రకటించడం దారుణమని అన్నారు. రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోయి విల విలలాడి పోతుంటే అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారని అన్నారు. నాగార్జున సాగర్ కుడికాలువ కింద 90శాతం సాగు నీటి ఎద్దడి వల్ల రైతులు పంటలు సాగు చేయలేదని అన్నారు. రైతులు విజయవాడలో జరిగే నిరసన దీక్షకు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు అద్దంకి నాగేశ్వరరావు, మేకల రమణయ్య, ప్రసాదు, ఆంజనేయులు, దుర్గాప్రసాద్, మొగిలి వెంకటేశ్వర్లు, ఏలూరు రామం పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలు పరిష్కారించాలి

ప్రజాశక్తి - చీరాల

విద్యుత్తు సమస్యలతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తక్షణమే సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి విద్యుత్ అధికారులను ఆదేశించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. పట్టణంలోని 31వ వార్డులో ఆ ప్రాంత అవసరాల మేరకు ఆరు విద్యుత్ స్థంభాలు త్వరగా ఏర్పాటు చేయాలని అన్నారు. 13వ వార్డులో ఏడాది కాలంగా చెబుతున్న కరెంట్ స్థంబాలు వేయలేదని వైస్‌ఛైర్మన్ బొనిగల జైసన్‌బాబు అన్నారు. సిబ్బంది లేరని సిబ్బంది చెబుతున్నారని అన్నారు. తమ వార్డు యువకులు అధికారులకు సాయంగా ఉంటారని అన్నారు. స్థంబాలు వేయమన్నా నిర్లక్ష్యంగా ఉంటున్నట్లు ఎంఎల్‌ఎ దృష్టికి తెచ్చారు. క్రిస్మస్ వస్తున్నందున త్వరగా పనులు పూర్తి చేయాలని కోరారు. శృంగారపేట,

సమీక్ష సమావేశంలో ఎంఎల్‌ఎ కరణం బలరామకృష్ణమూర్తి

పాపాయిపాలెం, కీర్తివారిపాలెం రోడ్డులో, ఈపురిపాలెం ప్రాంతాలలో విద్యుత్ స్థంబాలు ఏర్పాటు చేయాలని అన్నారు. చీరాలనగర్‌లో ఇటీవల పిల్లలకు ప్రమాదం జరిగిందని, అక్కడ విద్యుత్ స్థంభాలు మార్చాలని ఫోనులో మహిళా సమస్య విన్న ఎంఎల్‌ఎ బలరాం విద్యుత్ అధికారులను తక్షణం అక్కడ సమస్య పరిష్కారించాలని ఆదేశించారు. జగనన్న కాలనీ నిర్మాణాలు, పంచాయతీ అభివృద్ధి పనులపై చర్చించారు. కార్యక్రమంలో

సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే బలరామకృష్ణమూర్తి

మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, వైసిపి పట్టణ అధ్యక్షులు గుంటూరు మాధవరావు, వైసిపి చీరాల మండలం అధ్యక్షులు ఆసాది అంకాలరెడ్డి, వైసిపి వేటపాలెం మండలం అధ్యక్షులు బొడ్డు సుబ్బారావు, జిల్లా వ్యవసాయ సలహా మండల సభ్యులు పులి వెంకటేశ్వర్లు, వైసిపి ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సల్లూరి అనిల్, వైసిపి వాణిజ్య విభాగ జిల్లా అధ్యక్షులు చీమకుర్తి బాలకృష్ణ, పిఎసిఎస్ చైర్మన్ బోయిన కేశవులు, ఆర్‌బికె చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు, మునిసిపల్ కౌన్సిలర్లు, ఎంపిడిఓ నేతాజీ, విద్యుత్ ఈఈ కె థామస్ జాని, ఎడిఎలు టి శ్రీనివాసులు, ఎ శ్రీనివాసరావు, పంచాయితీ రాజ్ డిఇ ఎల్ శేషయ్య, మునిసిపల్ డిఈ ఐసయ్య, ఆర్‌డబ్లుఎస్ డిఈ సతీష్ చంద్ర, ఏఈలు రామ్ కుమార్, కాలేషా బాబు, విద్యుత్ ఏఈలు బ్రహ్మం, భాస్కర్, శ్యాంసుందర్, మునిసిపల్ ఏఈలు కట్టా రవి, శైలజ పాల్గొన్నారు.

పట్టణ సమస్యలు పరిష్కరించాలి : సిపిఎం

ప్రజాశక్తి - చీరాల

పాలకులు, మున్సిపల్ అధికారులు పట్టణ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి వివిధ వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం కార్యదర్శి ఎన్ బాబురావు కోరారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సిపిఎం నాయకులు మున్సిపల్ కమిషనర్ కె రామచంద్రారెడ్డికి వినత పత్రం శుక్రవారం అందజేశారు. సందర్భంగా నవంబర్ 3, 4 తేదీల్లో పట్టణంలో చేపట్టిన సిపిఎం పాదయాత్రలో గుర్తించిన అనేక సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు, పాలకవర్గం కృషి చేయాలని కోరారు. సిపిఎం మాట్లాడుతూ పట్టణంలో అనేక సమస్యలు పాదయాత్రలో తమ దృష్టికి వచ్చాయని అన్నారు. ఇళ్ల స్థలాల పేరుతో ప్రజలకు భరోసా పత్రాలు ఇచ్చి అధికారులు కాలయాపన చేస్తున్నారని అన్నారు. పట్టణానికి పడమర వైపు ఉన్న విఠల్ నగర్, వైకుంటపురం, దండుపాట ప్రాంతాలలో కాలువలో వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో ఇళ్లలోకి నీరు చేరి ఆ ప్రాంతాలు నీట మునుగుతున్నాయని చెప్పారు. రోశయ్య కాలనీలో కట్టిన ఇళ్లు శిథిలావస్థకు చేరాయని అన్నారు.

కమిషనర్‌కు వినతి పత్రం ఇస్తున్న సిపిఎం నేత బాబురావు

ప్రజలకు గూడు లేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. కుందేరు ఆక్రమణలకు గురవుతూ రోజురోజుకు కుదించుకపోతుందని అన్నారు. దీంతో రానున్న రోజుల్లో ముంపు ప్రమాదం ఉందని గుర్తు చేశారు. ఇలా వందల కొద్ది సమస్యలు పట్టణ ప్రజలను వేధిస్తున్నాయని అన్నారు. ఇటువంటి సమస్యలపై దృష్టి పెట్టకుండా పాలకులు, అధికారులు నిధులను దారి మళ్లించి సొమ్ము చేసుకుంటున్న పరిస్థితులు ఉన్నాయని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎం వసంతరావు, ఎల్ జయరాజు పాల్గొన్నారు.

సమన్వయంతో అభివృద్ధికి కృషి చేయాలి

ప్రజాశక్తి - నగరం

అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో మండల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీపీ చింతల శ్రీ కృష్ణయ్య కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీడీఒ చక్రపాణి ప్రసాద్ వివిధ శాఖల పరిధిలో జరిగిన అభివృద్ధిని ఆయా శాఖల అధికారులతో మాట్లాడించారు. అభివృద్ధి, ప్రభుత్వ పథకాల ప్రగతి నివేదికలను ఆయా శాఖల అధికారులు వివరించారు. సర్పంచులు, ఎంపీటీసీలు గ్రామాల్లోని వివిధ సమస్యలను సభ దృష్టికి తెచ్చారు. తక్షణమే ఆ సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఎంపీపీ ఆదేశించారు. గ్రామాలలోని ప్రజల సమస్యలను అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ త్వరితగతిన

మండల సమావేశంలో ఎంపిపి చింతల శ్రీకృష్ణయ్య

పరిష్కరించాలని అన్నారు. సమావేశంలో గుర్తించిన సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో తహాసిల్దారు ఎం ప్రమీల, ఎఒ వి రమేష్ బాబు, సర్పంచ్ తొడివాక అనిల్ కుమార్, ఎంపిటిసి లుక్కా బాపనయ్య, ఎంఇఒ కొలసాని హరిబాబు పాల్గొన్నారు.

నగరం విద్యార్థికి ద్వితీయ స్థానం

ప్రజాశక్తి - నగరం

గోవాలో 37వ జాతీయస్థాయి క్రీడలు నిర్వహించారు. క్రీడల్లో స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల బిసిఎ విద్యార్థిని ఎన్ గాయత్రి కయాకింగ్ కానోయింగ్ (వాటర్ రైస్)లో అద్వితీయ ప్రతిభ కనబరిచింది. జాతీయ స్థాయిలో ద్వితీయ స్థానం సాధించినారు. ఈ సందర్భంగా కళాశాలలో అభినందన సభ శుక్రవారం నిర్వహించారు. సభలో ప్రిన్సిపాల్ డాక్టర్ అనగాని హరికృష్ణ మాట్లాడుతూ మన కళాశాల విద్యార్థిని గాయత్రి జాతీయస్థాయిలో ద్వితీయ స్థానం సాధించడం సంతోషమని అన్నారు. కళాశాల సెక్రటరీ వల్లభనేని బుచ్చయ్య చౌదరి విద్యార్థిని గాయత్రిని అభినందించారు. విద్యార్థినీ, విద్యార్థులు క్రీడల్లో రాణించాలని కోరారు. క్రీడాకారులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.

ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థిని గాయత్రికి అభినందన

జాతీయస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన గాయత్రీకి నగదు బహుమతి అందజేశారు. కొసరాజు రమణమూర్తి విద్యార్థినికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మాగంటి సుధాకరరావు, ఆఫీస్ సూపరిండెంట్ అమరేష్‌రెడ్డి, వల్లభనేని విష్ణువర్ధనరావు, పిడి వి సాంబమూర్తి పాల్గొన్నారు.

పట్టా పుస్తకాలు అందజేస్తున్న సిపిఎం నేత తంగిరాల

స్పందించిన అధికారులు

ప్రజాశక్తి - బల్లికురవ రూరల్

జగనన్న భూహకు పత్రం పట్టాదార్ పాస్ పుస్తకం పంపిణీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. గత కొంతకాలం నుండి మండలంలోని కూకట్లపల్లి ఎస్సీ, ఎస్టీలు గతంలో ప్రభుత్వం తమకు ఇచ్చిన డీకే అసైన్మెంట్ భూములకు రీ సర్వేలో నమోదు చేసి కొత్తగా ప్రభుత్వం జారీ చేస్తున్న వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష పథకం ద్వారా పట్టాదారు పాసుపుస్తకాలు ఇస్తున్నది. అందులో భాగంగా మండలంలోని కూకట్లపల్లి గ్రామం ఫస్ట్ ఫేస్‌లో ఉండడం వల్ల రీ సర్వే పూర్తి చేశారు. గత మే నెల నుండి ఆ గ్రామం ఎస్టీలు పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇవ్వాలని అనేక మార్లు అధికారులు చుట్టూ తిరిగినా ఫలితం లేకుండా పోయింది. గతవారం సిపిఎం ఆధ్వర్యంలో ఆ గ్రామం ఎస్సి, ఎస్టిలు తహశీల్దారు ఆఫీసు వద్ద ధర్నా నిర్వహించారు. జగనన్న భూ హక్కు పత్రం, పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేయాలని ఆందోళన చేశారు. సమస్య పరిష్కరించలేకపోతే మరల ఆందోళన చేపడతామని తహశీల్దారు రవిబాబు దృష్టికి తీసుకెళ్లారు. తహశీల్దారు ఇచ్చిన హామీ మేరకు శుక్రవారం విఆర్‌ఒ వెంకటేశ్వర్లు ద్వారా సంఘంలోని ఎస్టీలు 40మందికి పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు, గొల్లపూడి అంజయ్య, కూకట్లపల్లి శాఖ కార్యదర్శి పి రమణయ్య, సభ్యులు పి శ్రీను, కాలనీవాసులు పాల్గొన్నారు.

రమేష్‌ను పరామర్శిస్తున్న ఆమంచి కృష్ణమోహన్

కంచనపల్లికి ఆమంచి పరామర్శ

ప్రజాశక్తి - పర్చూరు

గ్రామానికి చెందిన వైసిపి నాయకులు కంచనపల్లి రమేష్ తండ్రి కంచనపల్లి నాగేశ్వరరావు మృతి చెందగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంతాపం ప్రకటించారు. కుటుంబ సభ్యులను వైసిపి ఇంఛార్జ్ ఆమంచి కృష్ణమోహన్ పరామర్శించారు. తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆమంచి వెంట పర్చూరు నాయకులు మల్లా శ్రీనివాసరావు, వైసిపి పర్చూరు మండల కన్వీనర్ కటారి అప్పారావు, పర్చూరు మండల జెసిఎస్ కన్వీనర్ ముప్పాళ్ళ రాఘవయ్య, కొల్లా శ్రీహరి, ఒగ్గిశెట్టి ప్రసాద్, లంకా శివ, కొక్కిరాల చిన్ని, రాయుడు, రావువారి ప్రసాద్, గర్నెపూడి సర్పంచ్ రామకృష్ణ, కాలేషా పాల్గొన్నారు.

గర్జన సభను జయప్రదం చేయండి

రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి రాయల మాలకొండయ్య

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

రజకుల సమస్యల పరిష్కారం కోరుతూ డిసెంబర్ 2,3,4 తేదీల్లో పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో నిర్వహిస్తున్న రజకుల చైతన్య తరగతులు, రజకుల గర్జన సభను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి రాయల మాలకొండయ్య తెలిపారు. స్థానిక ఎల్‌బిజి భవన్‌లో ఆంధ్రప్రదేశ్ రజక వత్తిదారులసంఘం జిల్లా కమిటీ సమావేశం టంగుటూరు రాము అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాయల మాలకొండయ్య మాట్లాడుతూ రజకులలో నేటికీ 50 శాతం మంది సామాజిక వత్తిపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. రాజ్యాంగంతో కలిగిన రిజర్వేషన్ల ఫలితాలు వారికి ఏమాత్రం అభివద్ధి కలిగించలేదన్నారు. రజకకులకు సామాజిక సేవ వత్తిగా ఉండటంతో వారిని పెత్తందారులు సేవకులుగా భావించి వారిపై దాడులు, దౌర్జన్యాలు, అత్యాచార, హత్యలు చేస్తూ అక్రమ కేసులు పెట్టి సామాజిక హింసకు గురిచేస్తున్నారన్నారు, రజకులకు కేటాయించిన చెరువులు ,కుంటలు, దోబీ ఘాట్లు, కమ్యూనిటీ హాలు స్థలాలను స్థానిక ప్రజాప్రతినిధులు, పెత్తందార్లు ఆక్రమించినట్లు తెలిపారు. వాటిని ఇతర అవసరాలకు కేటాయిస్తూ రజకులను వత్తి నుంచి దూరం చేస్తున్నారన్నారు. అపార్ట్‌మెంట్ వాచ్‌మెన్ కం లాండ్రీ వత్తిదారులకు శ్రమకు తగిన వేతనాలు అమలు జరగటం లేదన్నారు. రజక మహిళలు, బాలికలపై అత్యాచార హత్యలు చేస్తూ అక్రమ కేసులు పెట్టి తీవ్ర వేధింపులకు గురిచేస్తున్నారన్నారు. అనంరతం రజకుల చైతన్య తరగతులు, రజకుల గర్జన సభ కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ ఉపాధ్యక్షుడు కోటేశ్వరరావు, రమణమ్మ ,డాక్టర్ కష్ణయ్య, సహాయ కార్యదర్శి మంచికలపాటి శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు కొండయ్య, యానాదరావు, పోలయ్య, యోగమ్మ, కాకర్ల వెంకటనారాయణ, కాకర్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

పారిశుధ్య కార్మికుల నిరసన

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

నగరపాలక సంస్థ నాలుగో పారిశుధ్య డివిజన్‌లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుడు పసుమర్తి ఏసుబాబుకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఆప్కాస్ నుంచి పేరు తొలగించి, విధుల్లోనుంచి తప్పించడాన్ని నిరసిస్తూ కార్మికులు శుక్రవారం పనులు బహిష్కరించారు. ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో కార్మికులు విధులు బహిష్కరించి మస్టర్ పాయింట్ నుంచి కార్పొరేషన్ కార్యాలయం వరకూ ప్రదర్శన నిర్వహించారు. కార్పొరేషన్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా యూనియన్ జిల్లా కార్యదర్శి కొర్నెపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ ముందస్తు సమాచారం లేకుండా ఆప్కాస్‌లో ఉన్న కార్మికుడిని విధుల నుంచి తప్పించడాన్ని తప్పుపట్టారు. తక్షణమే ఆ కార్మికుడిని పనిలోకి తీసుకోవాలన్నారు. ఆయనకు రావాల్సిన పెండింగ్ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈవిషయంపై మున్సిపల్ కమిషనర్ ఎం. వెంకటేశ్వరరావు, హెల్త్ ఆఫీసర్ మనోహర్‌రెడ్డి, శానిటరీ సూపర్‌వైజర్ పిచ్చయ్య స్పందించారు. ఆ కార్మికుడిని తక్షణమే విధుల్లోకి తీసు కుంటామని, కలెక్టర్‌తో మాట్లాడి ఆప్కాస్‌లో తిరిగి నమోదు చేస్తామని హామీ ఇచ్చారు. అధికారుల హామితో కార్మికులు ఆందోళన విరమించారు. భవిష్యత్తులో ఇలాంటివి పురావృతం అయితే కార్పొరేషన్ కార్యాలయం దిగ్బందిస్తామని ఈ సందర్భంగా యూనియన్ నాయకులు అధికారులకు తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర కార్యదర్శి టి మహేష్, నగర ఉపాధ్యక్షులు తంబి శ్రీనివాసులు, యూనియన్ నాయకులు టి.విజయ, కె. బాలకృష్ణ, ఎం.శ్రీలక్ష్మి, కె. యాకోబు, మద్దెల శ్రీనివాసరావు, బిల్లా ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శ్రీనివాసరావు

మాట్లాడుతున్న డాక్టర్ అశోక్‌కుమార్ రెడ్డి

చంద్రబాబు వైద్య వ్యవస్థను మేనేజ్ చేస్తున్నారు

వైసిపి డాక్టర్స్ వింగ్ నేతలు వెల్లడి

ప్రజాశక్తి -ఒంగోలు సబర్బన్

స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో అరెస్టు అయి జైలుకు వెళ్లి, వైద్యం కోసం తాత్కాలిక బెయిల్‌పై బయటకు వచ్చిన ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు వైద్య వ్యవస్థలను మేనేజ్ చేసి కోర్టు తనకిచ్చిన తాత్కాలిక బెయిల్‌ను పొడగించుకునేందుకు, శాశ్వత బెయిల్ పొందేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నాడని వైసిపి డాక్టర్స్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్ కుమార్‌రెడ్డి తెలిపారు. వైద్యవిభాగం నగర అధ్యక్షుడు జాలాది మణిబాబు, రాష్ట్ర ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటర్ డాక్టర్ యాదాల అశోక్‌బాబు, పిడిసిసి బ్యాంకు మాజీ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య, డాక్టర్ చిడితోటి జీవన్‌తో కలిసి శుక్రవారం వైసిపి జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుకు ఉన్న జబ్బులకు, హాస్పిటల్స్ వైద్యులు అందిస్తున్న వైద్యం, దాని తాలుకు హెల్త్ బులిటెన్‌లు, సూచనలకు సంబంధం లేకుండా ఉందన్నారు. దీనిపై సిఐడి అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. చంద్రబాబు నాయుడు జన బాహుళ్యంలోకి వచ్చి ఆయనపై నమోదైన కేసులను తారుమారు చేసేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. అందుకు వైద్య వ్యవస్థలను అడ్డుపెట్టుకొని తప్పుడు రిపోర్టులు సృష్టిస్తున్నారని తెలిపారు.

పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి

జిల్లా ఎస్‌పి మల్లిక గర్గ్

ప్రజావక్తి - ఒంగోలు కలెక్టరేట్

పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎస్‌పి మల్లిక గర్గ్ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ గ్రీవెన్స్ డే శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ సిబ్బంది సస్పెండ్ నుంచి రిలీవ్, బదిలీ, ఇతర సమస్యల గురించి ఎస్‌పికి విన్నవించకున్నారు. ఎస్‌పి సిబ్బందితో ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్‌పి సిబ్బంది సమస్యల పట్ల సానుకూలంగా స్పందించారు. సమస్యల పరిష్కారానికి తగిన పరిష్కారం చూపుతాననిభరోసా ఇచ్చారు. ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కారించాలని సంబంధిత అధికారులను ఎస్‌పి ఆదేశించారు. పోలీస్ సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ సిబ్బంది సమస్యల పరిష్కరానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతి శుక్రవారం నిర్వహించే పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమంలో సిబ్బంది వారి సమస్యలను విన్నవించిన వెంటనే వాటిపై తగిన చర్యలు తీసుకుంటామని ఎస్‌పి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బి డిఎస్‌పి బి. మరియదాసు, డిపిఒ ఎఒ ఎం.సులోచన, ఆర్ఐ శ్రీహరి రెడ్డి, స్పందన ఎస్‌క్ష్మి శ్రీనివాసరావు, డిపిఒ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్‌పి మల్లిక గర్గ్

కూలీలకు ఉపాధి కల్పించాలి

పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ చిన్న తాతయ్య

ప్రజాశక్తి-శింగరాయకొండ

ఉపాధి హామీ చట్టం ద్వారా కూలీలకు ఉపాధి కల్పించేలా అందరూ పనిచేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ చిన్న తాతయ్య తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వైఎస్ఆర్ క్రాంతి పథకం, డ్వాక్రా అధికారులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నతాతయ్య మాట్లాడుతూ ఉపాధి కూలీలకు, డ్వాక్రా సంఘాల ద్వారా నిధులు సమకూర్చి నిత్యం పని ఉండేలా కషి చేస్తామన్నారు. ప్రతి కూలీ రైతుగా మారితే అన్ని రకాలుగా ఆదరిస్తామన్నారు. ఉపాధి కూలీలు ఏ విధంగా అభివద్ధి చెందాలో నిర్ణయించుకుంటే ఆ విధంగా అభివద్ధి చెందే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. డ్వాక్రా అధికారులతో ఉపాధి అధికారులు సమన్వయం చేసుకొని పనిచేసి ఉపాధి కూలీల అభివృద్ధికి కషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పీడీ కె.శీనారెడ్డి, ఎపిఒ సుధాకర్, ఎపిఎం జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చిన్న తాతయ్య

విద్యుత్ ఉద్యోగులను అభినందిస్తున్న ఎస్ఇ

బాల్ బ్యాడ్మింటన్‌లో ప్రథమ స్థానం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉద్యోగుల క్రీడల్లో భాగంగా నెల్లూరులో నిర్వహించిన బాల్ బ్యాడ్మింటన్‌లో ప్రకాశం జిల్లా జట్టు ప్రథమ స్థానంలో నిలిచింది. జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపిన క్రీడాకారులను ఎపిసిపిడిసిఎల్ సూపరింటెండింగ్ ఇంజినీర్ కెవిజి. సత్యనారాయణ శుక్రవారం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు పని ఒత్తిడి అధిగమించటానికి ఆటలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగులు పున్నారెడ్డి, సుభానీ, ఆంజనేయులు, చెన్నకేశవులు, వీరాంజనేయులు, శ్రీనివాస్, రామిరెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

19న బాల్ బ్యాడ్మింటన్ జట్ల ఎంపిక

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఉమ్మడి ప్రకాశం జిల్లా బాల్ బ్యాడ్మింటన్ స్త్రీ, పురుషుల జట్ల ఎంపిక మైనంపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో ఈనెల 19 మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహిస్తున్నట్లు జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.వెంకటస్వామి తెలియజేశారు. ఎంపికకు వయో పరిమితి లేదని, ఆసక్తి ఉన్న క్రీడాకారులు, క్రీడాకారిణులు పాల్గొనవచ్చన్నారు. ఎంపికైన జట్లు డిసెంబర్ 8,9,10 తేదీల్లో అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గంలోని గొల్లపల్లిలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారన్నారు. ఎంపికలలో పాల్గొనే క్రీడాకారులు తమ ఆధార్ కార్డు, 2 పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు తీస ఒకొని రావాలన్నారు.మరిన్ని వివరాలకు 9849429859, 9010613146 సెల్ నంబర్లను సంప్రదించాలన్నారు.

వికలాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

సూర్యశ్రీ వికలాంగుల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో వికలాంగులకు ట్రైసైకిళ్లు శుక్రవారం పంపిణీ చేశారు. ట్రస్టు సెక్రటరీ షేక్ సర్దార్ బాషా ఆధ్వర్యంలో ప్రవాస భారతీయురాలు, హెచ్ 20 ఫౌండేషన్ అధినేత శ్రీలత కోరాడ ఆర్థిక సహకారంతో వికలాంగులు జె. సుబ్బారావు. ఆళ్ల హరిబాబు అందజేశారు. ఈ సందర్భంగా సర్దార్ బాషా మాట్లాడుతూ బలరాం కాలనీ నివాసి సుబ్బారావు రెండు కాళ్లు చచ్చిపడి నడవలేని స్థితిలో ఉన్నట్లు తెలిపారు. ఆయన మిక్సీలు ఫ్యాన్లు రిపేర్ చేసుకునే మెకానిక్ అని తెలిపారు. ఆయనకి ట్రైసైకిల్ పంపిణీ చేసి జీవనోపాధికి సహకరించామన్నారు. అదేవిధంగా దైవాలరావు గ్రామానికి చెందిన ఆళ్ల హరిబాబు పక్షవాతంతో బాధపడుతున్నట్లు తెలిపారు. మానవత్వంతో ఆయనకు ట్రై సైకిల్ అందజేసినట్లు తెలిపారు. భవిష్యత్తులోనూ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో శ్రీనివాసరావు, ఐద్వా నాయకురాలు ఎ.సీతామాలక్ష్మి, సుబ్బారెడ్డి, వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

బిఎల్‌ఒలతో సమావేశం

ప్రజాశక్తి-కొండపి

తహశీల్దారు కార్యాలయంలో విఆర్‌ఒలు, సచివాలయ పోలీసులు, సచివాలయం సిబ్బంది, బిఎల్‌ఒలతో శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా తహశీల్దారు పి.సింగరావు మాట్లాడుతూ గ్రామాల్లోని ఓటరు జాబితాల్లో మార్పులు, చేర్పులు ఉంటే వాటిని గుర్తించాలనానరు. ఓటరు జాబితాల్లోని తప్పులు గురించి గ్రామాలలో నాయకులు తెలియచేస్తే వాటిని క్షుణంగా పరిశీలించాలని బిఎల్‌ఒలకు సూచించారు. ఓటరు జాబితాల్లో ఎలాంటి తప్పులు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

చైతన్యంతోనే బాల్యవివాహాల నిర్మూలన

బాపట్ల జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్

బాల్యవివాహాలపై అవగాహన కరపత్రం ఆవిష్కరిస్తున్న ఎస్‌పి

ప్రజాశక్తి - బాపట్ల

బాల్యవివాహాలు సామాజిక సమస్యని, సమాజ చైతన్యంతోనే నిర్మూలించ వచ్చని ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ప్రచురించిన బాల్యంలో పెళ్లిళ్లు - భావితరాలకు ఉరితాళ్లు అనే కరపత్రాన్ని తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాల్య వివాహాలు సమాజంలోని దురాచారానికి ప్రతిరూపమని అన్నారు. బాల బాలికలను చదువు, ఆటపాటలకు దూరం చేసి కష్టాలలోకి నెడుతుందని అన్నారు. పసి వయస్సు పిల్లల భవిష్యత్తును దూరం చేస్తుందని అన్నారు. బాల్య వివాహాలు చేసుకున్న వారు సామాజికంగా, ఆరోగ్యం పరంగా, కుటుంబ పరమైన సమస్యలను ఎదుర్కొంటారని అన్నారు. బాల్య వివాహాలను నిర్మూలించేందుకు బలమైన చట్టాలు ఉన్నాయని అన్నారు. ఈ నేరానికి రెండేళ్ల వరకు జైలు శిక్ష, రూ.లక్ష వరకు జరిమానా ఉంటుందని అన్నారు. నిందితులకు బెయిల్ కూడా ఉండదని తెలిపారు. బాల్య వివాహాలు జరిపిన పక్షంలో ఇరుపక్షాల తల్లిదండ్రులు లేదా సంరక్షకులు, పెళ్లి చేసిన పురోహితులు, పెళ్లిలో పాల్గొన్న పెద్దలు సైతం శిక్షకు అర్హులవుతారని అన్నారు. మీ ప్రాంతాల్లో బాల్యవివాహాలు జరుగుతూ ఉంటే సమీపంలోని పోలీస్ స్టేషన్, అంగన్వాడీ కేంద్రం, స్కూల్ టీచర్, సచివాలయ సిబ్బందికి తెలపాలని అన్నారు. 100, 1098 నెంబర్లకు ఫోన్ చేయాలని తెలిపారు. ఇలాంటి మంచి కర్తవ్యాన్ని నిర్వహిస్తున్న డిబిఆర్‌సి బృందాన్ని అభినందించారు. డిబిఆర్సి ఏరియా కో-ఆర్డినేటర్ వి భగవాన్ దాస్ మాట్లాడుతూ దళిత బహుజన రిసోర్స్ సెంటర్ దళితులు, గిరిజనులు, పేదలు నివసిస్తున్న ప్రాంతాల్లో ప్రజలకు సమాజం పట్ల, ప్రభుత్వ పథకాల పట్ల అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. బాల్యవివాహాలు అధికంగా ఉన్నాయని, అవగాహన కల్పించేందుకు బాపట్ల, చీరాల, వేటపాలెం మండలాల్లో పాఠశాలలకు వెళ్లి విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు గుదే రాజారావు, శాంతి రూరల్ డెవలప్ మెంట్ సొసైటీ నిర్వాహకులు కనపర్తి రాజారావు పాల్గొన్నారు.

కులగణనపై సూచనలిస్తున్న ఎంపిడిఒ రాజ్యలక్ష్మి

కుల గణనపై అవగాహన

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

కుల గణనపై వాలంటీర్లకు ఎంపిడిఓ రాజ్యలక్ష్మి శుక్రవారం అవగాహన కల్పించారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో వాలంటీర్లు పాటించాల్సిన విధానాల గురించి వివరించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కుల గణన చేపట్టిందని అన్నారు. అంతా పారదర్శకంగా చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఇఓపిఆర్‌డి ఏ శ్రీనివాసరావు, తహశీల్దారు పి బ్రహ్మయ్య పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి - అద్దంకి

మొక్కలు నాటుతున్న డిఎం

మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణ చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆర్టిసి డిపో మేనేజర్ బి రామ మోహనరావు అన్నారు. ఆర్టీసీ బస్టాండ్, గ్యారేజీ ఆవరణలో కార్తీక మాస శుభాకాంక్షలతో అరటి, వివిధ రకాల పూల మొక్కలను శుక్రవారం నాటారు. పవిత్ర కార్తీకమాసంలో పంచరామాల సందర్శనకై ఒక్కరోజులో అన్నీ క్షేత్రాలు దర్శించుకునే విధంగా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి ఆదివారం రాత్రి 9గంటల నుండి బస్సు బయలుదేరి సోమవారం ఐదు ఆరామ క్షేత్రాలను దర్శించుకుని మంగళవారం ఉదయం 6 గంటలకు అద్దంకి చేరుకుంటాయని అన్నారు. భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. వివరాలకు 9959225708 నంబర్‌కు ఫోన్ చేసి అడిగి తెలుసుకోవచ్చని అన్నారు.

మార్టూరు సీఐగా అక్కేశ్వరరావు

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

నూతన సిఐగా గుంటూరు వెస్ట్ ట్రాఫిక్ సిఐగా విధులు నిర్వహిస్తున్న పి అక్కేశ్వరరావును నియమిస్తూ గుంటూరు సౌత్ కోస్టల్ జోన్ ఐజి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు పనిచేసిన షేక్ ధెరిసా ఫిరోజ్ తోపాటు మరో ముగ్గురు ఎస్ఐలను ఇటీవల ఫారం7 దరఖాస్తులపై జరిగిన అవకతవకలకు బాధ్యులను చేస్తూ సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో గత కొద్దిరోజులుగా ఖాళీగా ఉన్న సిఐ పోస్టును భర్తీ జేస్తూ గుంటూరు రేంజ్ సౌత్ కోస్టల్ జోన్ ఐజి ఆదేశాలు జారీ చేశారు. నూతన సీఐగా అక్కేశ్వరరావు నేడు బాధ్యతలు స్వీకరించనున్నారు.

నాసా స్పేస్ కాంటెస్టుకు ఎంపికైన శ్రీచైతన్య విద్యార్థులు

నాసా కాంటెస్టుకు చైతన్య విద్యార్థులు

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

అమెరికాలో ప్రతిష్టాత్మకమైన నాసా సంస్థ నిర్వహించే నాసా స్పేస్ సెటిల్మెంట్ పోటీలకు ప్రాజెక్ట్ తయారు చేయడానికి 18మంది శ్రీచైతన్య విద్యార్థులను ఎంపిక చేసినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కె సంపత్ కుమార్ శుక్రవారం తెలిపారు. ప్రాజెక్ట్ తయారీకి ఎంపికైన విద్యార్థులకు పాఠశాలలో అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. తొండెపు ఆదినారాయణ, షేక్ అబ్దుల్ రజాక్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నాసా కిట్లు అందజేశారు. విద్యార్థులలో దాగిఉన్న సృజనాత్మకతను వెలికి తీస్తున్న శ్రీ చైతన్య విద్యా సంస్థల యాజమాన్యాన్ని అభినందించారు. కార్యక్రమంలో ఎజిఎం ఎం అంజయ్య, ఆర్ఐ జి అప్పాజీ, కో ఆర్డినేటర్ కె శ్రీనివాసరావు, డీన్ వై సీతయ్య, శేషగిరిరావు, గీత, సునీత పాల్గొన్నారు.

వైద్యురాలి నిర్లక్ష్యంపై విచారణ

ప్రజాశక్తి - అద్దంకి

స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో కొద్ది రోజుల క్రిందట కాన్పు కోసం వచ్చి వైద్యులు నిర్లక్ష్యం కారణంగా మిర్చి రాణి మృతి చెందిందని బాధిత కుటుంబీకులు ఇటీవల కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందించారు. కలెక్టర్ ఆదేశాలతో చీరాల ఆర్డీఓ సరోజనమ్మ, డిఎంహెచ్ఈఓ విజయమ్మ, ఇతర అధికారులతో కలిసి శుక్రవారం ఆరోగ్య కేంద్రంలో వైద్యురాలతో పాటు వైద్య సిబ్బందిని విచారించారు. ఘటన ఏ విధంగా జరిగిందో వివరాలను అడిగి తెలుసుకున్నారు. విచారణలో వచ్చిన వివరాలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామని అన్నారు. కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

విచారణ చేస్తున్న ఆర్‌డిఒ, డిఎం అండ్ హెచ్‌ఒ

వైద్య అధికారినిపై ఫిర్యాదు

సామాజిక ఆరోగ్య కేంద్ర అధికారిని ఇష్టారీతిని ఆశాలను, ఏఎన్ఎంలను దుర్భాషలాడుతుందని, ఆమెపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు డిఎంహెచ్ఇఓ, ఆర్డిఓలకు వినతి పత్రం శుక్రవారం అందించారు.

ఎంఎల్ఎ బలరాంను కలిసిన ట్రాఫిక్ నూతన ఎస్ఐ గోపి

ఎమ్మెల్యేను కలిసిన ఎస్ఐ గోపి

ప్రజాశక్తి - చీరాల

పట్టణంలో నూతనంగా ట్రాఫిక్ ఎస్ఐగా బాధ్యతలు తీసుకున్న నకిరికంటి గోపి స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే కరణం బలరాం కృష్ణమూర్తిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పూల బొకేను అందజేసారు. ఎమ్మెల్యే మాట్లాడుతు పట్టణంలో ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పనిచేయాలని సూచించారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు.

బాధ్యతగా విధులు నిర్వర్తించాలి

మునిసిపల్ రీజనల్ డైరెక్టర్ జి శ్రీనివాసరావు

సిబ్బంది సమావేశంలో మున్సిపల్ ఆర్‌డి జి శ్రీనివాసరావు

ప్రజాశక్తి - చీరాల

వివిధ సమస్యలపై సచివాలయాలకు వచ్చే ప్రజల అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్య పరిష్కారానికి సచివాలయ సిబ్బంది బాధ్యతగా కృషి చేయాలని గుంటూరు రీజనల్ డైరెక్టర్ గొట్టిపాటి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంను ఆయన శుక్రవారం తనిఖీ చేశారు. కమిషనర్ చాంబర్లో సచివాలయ సెక్రటరీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సచివాలయం సిబ్బంది విధులను బాధ్యతగా నిర్వర్తించాలని అన్నారు. ప్రభుత్వం సచివాలయాల ద్వారా ప్రజలకు అందించే సేవల విషయంలో నిర్లక్ష్యంగా ఉండవద్దని, అర్థం కాని సమస్యలు ఏవైనా ఉంటే వెంటనే కమిషనర్ దృష్టికి తీసుకువచ్చి వాటిని పరిష్కరించాలని సూచించారు. ఇంటి పన్నులు, ఇతర పన్నుల వసూలను విజయవంతంగా చేస్తూ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. వివిధ శాఖ సిబ్బందితో ఆయన మాట్లాడారు. ఆయన వెంట మునిసిపల్ కమిషనర్ కె రామచంద్రారెడ్డి, వివిధ మున్సిపల్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

ఎఒ సమర్నాద్‌కు అంతిమ సంస్కారం చేస్తున్న బంధువులు

ఎఒ సమర్నాద్‌కు కన్నీటి వీడ్కోలు

ప్రజాశక్తి - ఇంకొలు

పర్చూరు వ్యవసాయ శాఖలో టెక్నికల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న కొల్లూరి సమర్నాథ్ అంతిమయాత్ర స్వగ్రామం ఇంకొల్లులో శుక్రవారం నిర్వహించారు. గురువారం ఆకస్మికంగా గుండెపోటుతో మృతి చెందాడు. ఆయన మృతదేహానికి పలువురు వ్యవసాయ శాఖ అధికారులతో పాటు స్థానిక ప్రముఖులు సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని తెలిపారు. వ్య వసాయ శాఖకు చెందిన బాపట్ల, ప్రకాశం బిఏఎస్‌లు ఎస్ శ్రీనివాసులు, అబ్దుల్ సత్తార్, ఉమ్మడి ప్రకాశం జిల్లా మాజీ జెడిఎ శ్రీరామమూర్తి, ప్రకాశం వ్యవసాయ శాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గోపీచంద్, ఏడిఏలు ఎన్ మోహన్‌రావు, రమేష్ బాబు, రత్నకుమారి, వేణుబాబు, ఆదినారాయణ, ఇంకొల్లు మాజీ సర్పంచి కొల్లూరి నాయుడుమ్మ ఉన్నారు. సమరనాద్‌కు భార్యతో పాటు తల్లి, అబ్బాయి, అమ్మాయి సంతానం ఉన్నారు.

సహకార రంగంతో వ్యవసాయాభివృద్ధి

ప్రజాశక్తి - పంగులూరు

వ్యవసాయ రంగ అభివృద్ధికి సహకార రంగం ఎంతో కృషి చేస్తుందని ఇంకొల్లు పిడిసిసి బ్యాంక్ మేనేజర్ ఎం చెన్నారెడ్డి అన్నారు. సహకార వారోత్సవాల సందర్భంగా జనకవరం పంగులూరు వ్యవసాయ సాహకార పరపతి సంఘం వద్ద సహకార సంఘ జెండాను పంగులూరు పిఎసిఎస్ అధ్యక్షులు రావూరి రంగారావు ఎగురవేశారు. ఈ సందర్భంగా చెన్నారెడ్డి మాట్లాడుతూ వారం రోజులపాటు సహకార వారోత్సవాలు జరుగుతాయని చెప్పారు. తమ బ్యాంకు ద్వారా ఈ సంవత్సరం రూ.150కోట్ల రుణాలు రైతులకు అందజేశామని అన్నారు. ఇందులో 98శాతం రికవరీ జరిగిందని తెలిపారు. గ్రామాల్లో వ్యవసాయ సహకార పరపతి సంఘాలు వ్యవసాయ అభివృద్ధికి, రైతుల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తున్నాయని చెప్పారు. పంగులూరు సొసైటీలో రూ.15కోట్ల రుణాలు ఇచ్చామని అన్నారు. కర్షక మిత్ర, ప్రకాశం కామధేను, ఎల్టి, ఎస్ఏఓ వంటి రుణాలు మొత్తం కలిపి ఒక రైతుకు రూ.25లక్షల వరకు పిడిసిసి బ్యాంకు రుణాలు ఇస్తుందని చెప్పారు. బ్యాంకు స్థాయిలో ఎస్‌హెచ్‌సిఓ, బంగారు రుణాలు, జగనన్న తోడు స్పెషల్‌గా వచ్చిన భారతి డిపాజిట్ స్కీం కింద రైతులకు అత్యధిక వడ్డీ చెల్లిస్తున్నామని చెప్పారు. రైతులు సొసైటీలను ఉపయోగించుకొని వ్యవసాయాన్ని అభివృద్ధి చేసుకోవాలని, మంచి లాభాలను పొందాలని కోరారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు సిహెచ్ వెంకటేశ్వర్లు, సుభాని, తిమ్మసముద్రం సొసైటీ సీఈఓ కె రామకృష్ణ, బూధవాడ సొసైటీ సీఈఓ వి అంజయ్య, పావులూరు సొసైటీ సీఈఓ బి రామారావు, కొనికి సీఈఓ ఎస్‌కె మస్తాన్‌వలి, దగ్గుబాడు సీఈఓ పి హనుమంతరావు, పంగులూరు సీఈఓ లక్ష్మీదేవి, మండల కో-ఆపరేటివ్ ఇన్చార్జి నాగేశ్వరరావు, రైతులు ఆర్‌వి సుబ్బారావు, చిలుకూరి వీరరాఘవయ్య, బాచన రామారావు, చిలుకూరు ఆంజనేయులు, బాచిన నాగార్జున, గుడిపూడిరామారావు, ఆర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సహకార జెండా ఆవిష్కరిస్తున్న ఉద్యోగులు, సిబ్బంది

వేణుగోపాల్ స్వామి విగ్రహ ప్రతిష్ట

ప్రజాశక్తి - వేటపాలెం

రామన్నపేట పంచాయతీలోని పాలేటినగర్ యానాది సంఘంలో వేణుగోపాల స్వామి నూతన విగ్రహం ప్రతిష్ట శుక్రవారం అత్యంత వైభవంగా 2వ ముఠా సేనాదిపతి బులసల రామలింగేశ్వరావు, రామలక్ష్మి దంపతులు విగ్రహం ప్రతిష్టలో ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారి విగ్రహానికి అర్చకులు శేషు వివిధ రకాలుగా అభిషేకంలు చేశారు. భక్తులుకు అన్న సంతర్పణ చేశారు. జడ్పీటీసీ బండ్ల తిరుమలాదేవి, కుర్మా రాహుల్జీ, యారాసు అరుణబాబు, బుసం శ్రీనివాస్, చింత రాము, బండ్ల బాబు, చెంచయ్య, వెంకటమ్మ, కృష్ణా పాల్గొన్నారు.

ప్రజాశక్తి

శనివారం 18 నవంబర్ 2023

వైసిపి అక్రమాలపై ఉమ్మడి పోరాటం : ఆనందబాబు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

వేమూరులోని చిన్నబ్బాయి కళ్యాణ మండపంలో టిడిపి, జనసేన పార్టీల ఉమ్మడి ఆత్మీయ సమావేశం శుక్రవారం నిర్వహించారు. మాజీ మంత్రి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి పరిపాలన అరాచకంగా తయారైందని అన్నారు. దానిని నిలువరించేందుకు ప్రతి ఒక్కరూ సన్నద్ధం కావాలని కోరారు. అవినీతి అక్రమాలతో కూరుకుపోయిన వైసిపిని ఓడించటమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని కోరారు. నియోజకవర్గంలో మంత్రి నాగార్జున అవినీతి అక్రమాలపై చిట్టా చేయాలని అన్నారు. టిడిపి, జనసేన పార్టీలు ఉమ్మడి కార్యాచరణతో ముందుకు సాగాలని కోరారు. ప్రజల సమస్యలపై దృష్టి సారించి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు చెప్పాలని అన్నారు. ప్రతి

టిడిపి, జనసేన ఉమ్మడి సమావేశంలో నక్కా ఆనందబాబు

15 రోజులకు ఒకసారి మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు ప్రభుత్వ విధానాలపై కార్యాచరణను ప్రకటించాల్సి ఉందన్నారు. నియోజకవర్గంలో అధ్వాంనంగా ఉన్న రోడ్ల దుస్థితిని వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లాలని అన్నారు. టిడిపి, జనసేన చేపడుతున్న ఉమ్మడి కార్యక్రమాలతోపాటు మేనిఫెస్టోలో ప్రకటించిన అంశాలను ప్రజలకు వివరించాలని అన్నారు. బాబు షురిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ నినాదాన్ని కరపత్రాల రూపంలో ఇంటింటికి తిరిగి ఉమ్మడిగా అందజేయాలని కోరారు. జనసేన నియోజకవర్గ కన్వీనర్ ఊస రాజేష్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దించడమే లక్ష్యంగా జనసేన, టిడిపి కలిసి పని చేస్తుందని అన్నారు. పథకాల పేరుతో ప్రజలను మభ్యపెడుతున్న వైసిపిని సాగనంపెందుకు ఉమ్మడి కార్యాచరణతో ముందుకు నడుస్తామని అన్నారు. గ్రామస్థాయి వరకు జనసేన, టిడిపి కలిసి పనిచేస్తుందని అన్నారు. ఎలాంటి విభేదాలు లేకుండా సమన్వయంతో వైసిపి అక్రమాలు, అరాచకాలను ప్రజలకు వివరించాలని చెప్పారు. కలిసి పని చేయాల్సి ఉందని కోరారు.

పౌష్టికాహారం అందిస్తున్న బ్యాంకు విశ్రాంత ఉద్యోగులు

ఆంధ్రాబ్యాంకు శతజయంతి ఉత్సవాలు

ప్రజాశక్తి - వేటపాలెం

స్థానిక అనాధ వృద్ధాశ్రమాలయంలో ఆంధ్ర బ్యాంక్ శతజయంతి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్ర బ్యాంక్ వ్యవస్థాపకులు భోగరాజు పట్టాభి సీతారామయ్య చిత్రపటానికి చీరాల ఆంధ్రాబ్యాంక్ యూనిట్ విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేద గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. వృద్ధులకు మధ్యాహ్నం అన్నదానం చేశారు. శతజయంతి ఉత్సవాల్లో భాగంగా సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు అసోసియేషన్ ప్రతినిధులు తెలియజేశారు. కార్యక్రమంలో చీరాల యూనిట్ ఆంధ్ర బ్యాంక్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు జి మధుసూదనరావు, శ్రీనివాసరావు, పిచ్చయ్య, కోట నాగేశ్వరరావు, వెంకటరామయ్య, కాంతారావు, విద్యాసాగర్, చంద్రశేఖర్, ఆశ్రమ కన్వీనర్ సత్రం మల్లేశ్వరరావు, గుత్తి విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

జగన్‌ను ఇంటికి సాగనంపుదాం

ప్రజాశక్తి - బాపట్ల

జగన్ నియంత పాలనను సాగనంపేందుకు టిడిపిని ప్రజలు ఆదరించాలని టిడిపి ఇన్‌ఛార్జి వేగేశన నరేంద్ర వర్మ కోరారు. స్థానిక రైలుపేట 5వ వార్డులో టిడిపి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రతి ఇంటికి టిడిపిని చేరువ చేయడమే లక్ష్యంగా ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. వార్డులో టిడిపి పతాకాన్ని ఆవిష్కరించారు. పార్టీ విధివిధానాలను వివరిస్తూ ప్రతి మహిళకు చీర, ఒక సంచి, టిడిపి మినీ మేనిఫెస్టో కరపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పరిశా రమేష్ గౌడ్, ఫరీద్ మస్తాన్, తాతా చినబాబు, రాహుల్, సోమ శేఖర్, బాల శంకర్, మానం శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, శివన్నారాయణ, శ్రీకాంత్, మారుతి ప్రసాద్, మోహనరావు, మెట్ల శ్రీనివాసరావు, ఉప్పాల కృష్ణగౌడ్, షేక్ షాకా, గొర్ల గోపి, భావన్నారాయణ, హనుమాన్, మురళి, జీవన్, సరోజిని, హైమావతి, రాణీ, మహాలక్ష్మి, నజ్మ, నవనీతం, శ్రీవల్లి, రమాదేవి, నాగూర్ బీ,

టిడిపి కరపత్రాలు పంపిణీచేస్తున్న టిడిపి ఇన్‌ఛార్జి నరేంద్రవర్మ

సాయిలక్ష్మి, బిందు, మస్తాన్ బీ, మరియమ్మ పాల్గొన్నారు.

వేటపాలెం : చంద్రబాబు ఆదేశాల మేరకు చీరాల టిడిపి ఇంచార్జ్ ఎంఎం కొండయ్య ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ ఇది బాబు షురిటీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. మండలంలోని దేశాయిపేట ఐటిఐ కాలనీలో ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. వైసిపి అధికారానికి వచ్చినప్పటి నుండి అభివృద్ధి లేదని అన్నారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు నాసిక వీరభద్రయ్య, గుత్తి వెంకట శివయ్య, యర్రా శివనాగమల్లేశ్వరి, పిచిక వెంకట సుబ్బారావు, పులిమి రమేష్, పులిమి వెంకటేశ్వర్లు, పులిమి రమాదేవి, పులిమి హిమబిందు, కొంగటి ఓబయ్య, ఉప్పల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రేపల్లె : పట్టణంలోని 7వ వార్డులో బాబు షురిటీ, భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు టిడిపి నాయకులు శుక్రవారం నిర్వహించారు. చంద్రబాబు రూపొందించిన మినీ మేనిఫెస్టో కరపత్రాల ద్వారా ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా టిడిపి పట్టణ అధ్యక్షులు గోగినేని రామారావు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వాన్ని ప్రజలు సాగనంపే రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. రాబోయే ఎన్నికల్లో టిడిపికి భారీ మెజార్టీ ఇవ్వాలని అన్నారు. రాష్ట్ర పరిస్థితులను అధ్యయనం చేస్తున్న ఏకైక వ్యక్తి చంద్రబాబు ఒక్కరేనని పేర్కొన్నారు. చంద్రబాబును గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందని అన్నారు. రాష్ట్రంలో పరిపాలన సక్రమార్గంలో ఉండాలంటే చంద్రబాబు సిఎంగా రావాల్సిందేనని స్పష్టం చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎం అంకాలు, పార్లమెంట్ ఎస్టి సెల్ అధ్యక్షులు ముద్దుల ఆంజనేయులు, టౌన్ ఎస్టి సెల్ అధ్యక్షులు కుంభ తిరుపతయ్య, నియోజకవర్గం ఎస్టి అధ్యక్షులు సజ్జ రమేష్, 7వ వార్డు అధ్యక్షులు నీలా పాములు, కనపర్తి ఏడుకొండలు పాల్గొన్నారు.

వేటపాలెంలో టిడిపి కరపత్రాలు పంచుతున్న టిడిపి నేతలు

రేపల్లెలో కరపత్రాలు పంచుతున్న టిడిపి నేతలు

సమావేశంలో ఎండోన్‌మెంట్ కమిషనర్ పానకాలరావు

భూమిని స్వాధీనం చేసుకుంటాం

ప్రజాశక్తి - పర్చూరు

నియోజకవర్గంలో ఆక్రమణలకు గురైన 1774ఎకరాల దేవాదాయ భూమిని తిరిగి స్వాధీనం చేసుకుంటామని దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ పానకాలరావు చెప్పారు. రైతులకు నోటీసులు జారీ చేసి వారం రోజుల్లో స్వాధీనం చేసుకోనున్నట్లు తెలిపారు. స్థానిక దేవాదాయ శాఖ కార్యాలయంలో ఆయన విలేఖరులతో శుక్రవారం మాట్లాడారు. నియోజకవర్గంలో 8196 ఎకరాల మాన్యం భూమి ఉందని అన్నారు. ఆక్రమణకు గురైన భూమిని స్వాధీనం చేసుకొని మొత్తం భూమికి వేలంపాట నిర్వహిస్తామని తెలిపారు. తమ రికార్డుల్లో నమోదుకాని మాన్యం భూమి గురించి సమాచారాన్ని తమకు ఇవ్వాల్సిందిగా ఆయన ప్రజలను కోరారు. దయచేసి రైతులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎండోమెంట్ కార్యదర్శులు ఎం శ్రీనివాసరావు, పి శ్రీనివాసరావు, ఎం నాగయ్య, కోటిరెడ్డి, రవికుమార్ పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో మెదడుకు పదును

బాపట్లలో విద్యార్థులకు వకృత్వ పోటీలు

కొల్లూరులో ర్యాలీ ప్రారంభిస్తున్న మల్లిఖార్జునరావు

ప్రజాశక్తి - బాపట్ల

గ్రంథాలయాల్లో లభ్యమయ్యే పుస్తకాల పఠనంతో విద్యార్థుల మెదడుకు పదును పెరుగుతుందని గ్రంథాలయ అధికారి ఎ శివాజీ గణేశన్ అన్నారు. 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా శుక్రవారం స్థానిక గ్రంథాలయం నందు విద్యార్థినీ, విద్యార్థులకు డిబేట్ పోటీలు నిర్వహించారు. పోటీలకు న్యాయ నిర్ణేతలుగా ఎ మల్లికార్జున, సిహెచ్ వెంకటేశ్వరరెడ్డి, ఎం నరసింహారావు వ్యవహరించారు.

కొల్లూరు : గ్రామ వీధుల్లో గ్రంథాలయ అధికారి వై రాంబాబు ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. పంచాయతీ అధికారి బి మల్లికార్జునరావు జండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లికార్జునరావు మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు ప్రతిరోజు గ్రంథాలయంను సందర్శించి తమ జ్ఞానాన్ని పెంపొందించు కోవాలని అన్నారు. సబ్ జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్‌కు దేశభక్తి గీతాలు అంశంపై పోటీ నిర్వహించారు. తెలుగు ఉపాధ్యాయులు రాంబాబు, ల్యాబ్ అసిస్టెంట్ ఆర్ శ్రీనివాసాచార్యులు, సిహెచ్ సుధాకర్ న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. అనంతవరంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించారు. వకృత్వం పోటీలు నిర్వహించారు. పిడి సిహెచ్ రాజేష్ న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి జి కనకదుర్గ పాల్గొన్నారు.

చీరాల : విద్యార్థి దశ నుండే గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని గ్రంథ పాలకురాలు డి ధనమ్మ పేర్కొన్నారు. జాతీయ 56వ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా శుక్రవారం నిర్వహించిన చిత్రలేఖన పోటీల్లో 5పాఠశాలల నుండి 200మందికిపైగా విద్యార్థులు పాల్గొన్నారు. గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని అన్నారు. గ్రంథాలయాల పాత్ర తెలిపేందుకే ప్రతీ ఏటా వారోత్సవాలు నిర్వహిస్తున్నామని అన్నారు. కవి సమ్మేళనం నిర్వహించారు. వారోత్సవాలలో భాగం గా శనివారం స్కిప్పింగ్, పరుగు పందెం పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రాజెమ్మ, నాగవీర భద్రాచారి, సజ్జా వెంకటేశ్వర్లు, గాదె హరిహరరావు, చుండూరి కృష్ణ మూర్తి పాల్గొన్నారు.

భట్టిప్రోలు : జాతీయ 56వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం భట్టిప్రోలు, మాటూరు శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు తెలుగు పద్యాల పట్ల అవగాహన కల్పించారు. పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు తెలుగు పద్యాలను ఆలపించారు. తెలుగుదనం ఉట్టిపడే విధంగా కవులు, మేధావులు తెలుగు భాష ఔన్నత్యాన్ని చాటిచెప్పారని కొరియాడారు. ఈ సందర్భంగా జరిగిన సెమినారులో విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు నందం వెంకటేశ్వరరావు, జనార్ధ%శ్రీ%రావులు మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని అన్నారు. విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ కలపాల సుభాష్ చంద్రబోస్ పాల్గొన్నారు.

చీరాలలో చిత్రలేఖన పోటీలు పర్యవేక్షిస్తున్న డి ధనమ్మ

ఎమ్మెల్యే బలరాంకు వినతి పత్రం ఇస్తున్న ముస్లింలు

ఎమ్మెల్యే బలరాంకు వినతి

ప్రజాశక్తి - చీరాల

వేటపాలెం మండలంలో మౌలానా అబుల్ కలాం విగ్రహావిష్కరణకు అనుమతి కోరుతు ఎండబ్ల్యుఎపి నాయకులు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తిని కలిసి వినపత్రాన్ని శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో ఎండబ్ల్యుఎపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్‌కె మీరసాబాబు, రాష్ట్ర యువత అధ్యక్షులు ఎస్‌డి షకీల్ అహ్మద్, బాపట్ల జిల్లా యూత్ అధ్యక్షులు షేక్ ఇలియాజ్, జిల్లా కార్యదర్శి ఎస్‌కె సర్దార్, సన్నీ, కజ్జి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని స్పందన హాలులో జిల్లా స్థాయి రహదారి భద్రతా కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను అధికారులు గుర్తిం చాలన్నారు. అక్కడ సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. జాతీయ రహదారిపై డ్రైవర్లుకు రెస్ట్ ఏరియాలు ఏర్పాటు చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. బాపట్ల, ఒంగోలు రహదారి పై ప్రమాదాలు జరగకుండా పోలీసు, రవాణాశాఖ అధికారులు పరిశీలి ంచాలన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పి మహేష్, జిల్లా రవాణా శాఖ అధికారి ఎ.చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, ఆర్అండ్‌బి ఎస్ఇ శ్రీనివాస్, మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు ప్రసన్న లక్ష్మి, అంకమ్మ రావు, రామకృషా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాషా

పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తాం

కలెక్టర్ రంజిత్ బాషా

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

రైతులకు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించేందుకు తగు చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. కలెక్టరేట్ లోని స్పందన హాలులో జిల్లా స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడానికి చర్యలు తీసుకున్నామన్నారు. డిసెంబరు మొదటి వారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామన్నారు. రైతులు మైక్రో ఇరిగేషన్‌ను ఉపయోగించుకోవాలన్నారు.తోటవారిపాలెం ఎత్తిపోతల పథకం క్రింద ఉన్న ఆయకట్టు రైతులుకు సాగు నీరు అందించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి, జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు దశరథ మహారాజు, వ్యవసాయ శాఖ జేడీ అబ్దుల్ సత్తార్, పశుసంవర్ధక శాఖ జేడీ హనుమంతరావు, మత్స్య శాఖ జేడీ సురేష్,ఉద్యానవన శాఖ ఏడీ జెనెమ్మ తదితరులు పాల్గొన్నారు.

వినూత్న రీతితో రైతు నిరసన

ప్రజాశక్తి-కంభం రూరల్

తన పొలం విషయంలో అన్యాయం జరిగిందంటూ బేస్తవారిపేట మండలం నేకునంబాద్ గ్రామ ఇలకాలోని రైతు రమేష్ వినూత్న రీతిలో శుక్రవారం నిరసన తెలిపారు. ఎడ్ల బండిపై రెవెన్యూ అధికారుల పేరులతో ఫ్లెక్సీ ఏర్పాటు చేసి నిరసన తెలియజేశాడు. తనకు చేయాంటూ కంభంలో నిర్వహించిన స్పందన కార్య్ర కమంలో జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేసాడు. స్పందనలో కంభం పరిసర మండలాల నుంచి పలువురు ప్రజలు తమ తమ సమస్యలపై జేసీకి వినతి పత్రాలు అందజేశారు.

నిరుపేదల అభ్యున్నతి కోసమే భూపంపిణీ

కలెక్టర్ రంజత్ బాషా

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

నిరుపేదల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం భూ పంపిణీకి శ్రీకారం చుట్టినట్లు కలెక్టర్ పి. రంజిత్ బాషా తెలిపారు. అందులో భాగంగా సుధీర్ఘకాలంగా ఉన్న భూ సమస్యలను పరిష్కరించి, నిరుపేదలకు భూ పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కలెక్టరేట్‌లోని స్పందన సమావేశ మందిరంలో భూమి, భూమి హక్కు పత్రాలు లబ్ధిదారులకు శు క్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నాటి సమస్యలకు సైతం ప్రభుత్వం పరిష్కార మార్గం చూపిందన్నారు. దశాబ్ధాలుగా భూమి అనుభవిస్తున్న వారికే హక్కు పత్రాలను ప్రభుత్వం జారీ చేసినట్లు తెలిపారు. భూముల రీ సర్వే ప్రక్రియతో సమస్యలన్నీ శాశ్వతంగా పరిష్కారమవుతున్నాయన్నారు. భూమి లేని 1,023 మంది నిరుపేదలకు 790.43 ఎకరాల అసైన్డ్ భూములను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. 376 మంది ఎస్‌సిలకు 173.11 ఎకరాలు, 90 మంది ఎస్‌టిలకు 64.46 ఎకరాలు, 43 మంది బీసీలకు 33.84 ఎకరాలు, 514 మంది ఓసీలకు 518.94 ఎకరాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. బాపట్ల జిల్లాలో 1,401 మందికి 614.12 ఎకరాల లంక భూములకు హక్కు పత్రాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. దశాబ్దాలుగా నిషేధిత భూముల జాబితాలోని 518 మందికి చెందిన 561.64 ఎకరాల అసైన్డ్ భూములకు భూమిహక్కు పత్రాలు అందిస్తున్నట్లు వివరించారు. నిషేధిత భూముల జాబితా నుంచి అసైన్డ్ భూములను తొలగించడం, భూమిలేని నిరుపేదలకు పట్టాలు ఇవ్వడం, ఇనామ్ భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించడం, ఎస్‌సిలకు శ్మశాన వాటికల కోసం భూమి కేటాయింపు, లంక భూములకు పట్టాల పంపిణీలో భాగంగా బాపట్ల జిల్లాలో మొత్తం 3,342 మందికి 1966.20 ఎకరాల భూమిని పంపిణీ చేసినట్లు తెలిపారు. బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పేదల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. పేదలకు భూమి పంపిణీ కోసం అధికారులు ఎంతో శ్రమించి భూమి హక్కు పత్రాలను సిద్ధం చేశారని ప్రశంసించారు. దశా టబ్దాలుగా భూమి అనుభవిస్తున్నప్పటికీ ఎలాంటి హక్కులు లేని నిరుపేదలకు సర్వ హక్కులు కల్పిస్తూ పత్రాలు అందించడం అభినందనీయమన్నారు. లంక భూములకు రాష్ట్ర ముఖ్యమంత్రి పట్టాలు అందజేయడం సాహసోపేత నిర్ణయంగా ఆయన అభివర్ణించారు. ఆది ఆంధ్ర, నరసయ్యపాలెం సొసైటీల లబ్ధిదారులకు భూహక్కు పత్రాలు అందజేయడం సంతోష దాయకమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్.శ్రీధర్, డిఆర్ఒ పి.వెంకటరమణ, కలెక్టరేట్ ఎఒ కె.గోపికష్ణ, బాపట్ల ఆర్‌డిఒ జి.రవీందర్, తహాశీల్దార్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పేదలకు భూమి హక్కు పత్రాలను అందజేస్తున్న జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు

తీరంలో అన్ని ఏర్పాట్లు చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

కార్తీక మాసం సందర్భంగా సముద్రతీరంలో స్నానాలకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.కలెక్టర్ లోని స్పందన హాలులో కార్తీక మాసంలో సముద్ర స్నానాలకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై రెవెన్యూ, పోలీసు, పంచాయతీ అధికారులతో శు క్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కార్తీక మాసంలో బాపట్ల సూర్యలంక, చీరాల ఓడరేవు, రామాపురం బీచ్ వద్ద సముద్ర స్నానాలకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. కార్తీక సోమవారం, కార్తీక పౌర్ణమి రోజుల్లో లక్షల్లో భక్తులకు వచ్చే అవకాశము ఉన్నందున పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. సము ద్రం వద్ద పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని మున్సిపల్ ,పంచాయతీ అధికారులను ఆదేశించారు. ప్రకజలు స్నానాలు చేయడానికి అవసరమైన సౌకర్యాలు కల్పించాలని గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులను ఆదేశించారు. సముద్ర స్నానాలకు వచ్చే భక్తులకు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి, ఎస్పి వకుల్ జిందాల్, డిపిఒ దాసరి రాంబాబు, వ్యవసాయ శాఖ జేడీ అబ్దుల్ సత్తార్, పశుసంవర్ధక శాఖ జేడీ హనుమంత రావు, మత్స్య శాఖ జేడీ సురేష్ ,ఆర్అండ్‌బి ఎస్.ఇ శ్రీనివాస్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్

మహాధర్నాను జయప్రదం చేయాలి

సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు

ప్రజాశక్తి-చీమకుర్తి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు నిరసిస్తూ కేంద్ర కార్మిక సంఘాలు,రైతు సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 27 28 తేదీల్లో విజయవాడలో మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు తెలిపారు. ఈ ధర్నాలో కార్మికులు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. గ్రానైట్ కార్మికులతో శుక్రవారం గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కాలం సుబ్బారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్‌తో మార్చి యజమానికి అనుకూలంగా చేసిందని విమర్శించారు, ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్ కంపెనీలు కట్టబెడుతున్నట్లు తెలిపారు. దీని వల్ల కార్మికులకు, ప్రజలకు నష్టం కలుతుగుతుందన్నారు. నిత్యావసరాల ధరలు రోజురోజుకు పెరిగిపోతున్నట్లు తెలిపారు. అయితే కార్మికులకు వేతనాలు పెరగటం లేదన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసు అమలు చేయడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాన్ని నిరసిస్తూ దేశవ్యాప్తంగా కార్మిక-కర్షక ఐక్యతతో పోరాటాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా విజయవాడలో నిర్వహిస్తున్న మహా ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు, సిఐటియు నాయకులు కనకరాజు, పుల్లయ్య బ్రహ్మయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కాలం సుబ్బారావు